# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :12 సోమవారం 17 మార్చి 2025

DIGITAL EDITION


# సోషల్ మీడియాలో స్వీయ నియంత్రణ ఉండాలి....

## బూతులు ఎవరు తిట్టినా తప్పే..




ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ సాహిత్య చరిత్ర, సామాజిక నేపథ్యంలోగానీ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం, రజాకార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లోగానీ బూతు పదం, భాష ఎక్కడా వినలేదు, చూడలేదు, చదవలేదని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఉద్యమ జర్నలిస్టుల సంఘం (టీయూజేఎస్) ఆధ్వర్యంలో "సోషల్ మీడియాలో వాడుతున్న భాష సమంజసమేనా? సోషల్ మీడియాలో పార్లమెంటరీ లాంగ్వేజ్–స్వీయ నియంత్రణ" అనే అంశంపై సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. టీయూజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎంఎం రహమాన్ అధ్యక్షత జరిగిన సమావేశంలో జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, సీపీఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, పీవోడబ్ల్యూ కన్వీనర్ వి.సంధ్య, దర్శకుడు రఫీ, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, జర్నలిస్టు సంఘాల నాయకులు తదితరులు పాల్గొని మాట్లాడారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. తాము ప్రత్యేకం, తమకు ప్రత్యేక హక్కులు ఉంటాయని జర్నలిస్టులలో అపోహ ఉందని, అయితే అందరికి ఎలాంటి హక్కులున్నాయో వారికీ అవే ఉన్నాయని తెలిపారు. భావ ప్రకటనకు తప్ప బూతు ప్రకటనకు స్వేచ్ఛలేదన్నారు.సోషల్ మీడియాలో స్వీయ నియంత్రణ ఉండాలని సూచించారు. బూతు మాటలు లేకుండా ధిక్కార స్వరం వినిపించలేమా అని ఆయన ప్రశ్నించారు. సోషల్ మీడి యాను తప్పకుండా నియంత్రించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఆశ్రిత పెట్టుబడిదారుల చేతుల్లో ప్రస్తుతం మాధ్యమాలన్నీ బంధీకృ తమయ్యాయని, చుట్టూ ఒక విషవ లయం ఉందని చెప్పారు. అమెరికాలో ఇటీవల ఎన్నికల్లో సామాజిక మాధ్యమం చాలా ప్రభావితం చేసిందన్నారు. ఎలాన్ మస్క్ అమెరికా అధ్యక్షుడినే శాసిస్తున్నారని, తనపై అతని మాధ్యమంలో ఏమి పెడతారోననే భయం ఉందని చెప్పారు. సోషల్ మీడి యాను అదుపులో పెట్టేందుకు ప్రభుత్వానికి వెసులుబాటు కల్పించడం చాలా ప్రమాదకరమన్నారు. స్వేచ్ఛను ప్రభు త్వాల చేతిలో పెట్టకుండా స్వీయ నియంత్రణలో ఉంచుకో వాలని, బూతు భాషను ప్రయోగిస్తే కఠిన చర్యలు తీసుకోవా లని సూచించారు. బూతులు రాజకీయ పార్టీలతో ప్రారం భమయ్యాయని, వాటిని నియం త్రించాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ వాస్తవాలు తెలుసుకోకుండా సోషల్ మీడియాలో తొందరపాటుగా పోస్టింగ్‌లు పెట్టవద్దని సూచించారు.మీడియాలో స్వీయ నియంత్రణ, భాషా నియంత్రణ అవసరమన్నారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. బూతులు ఎవరు తిట్టినా తప్పే, అందుకు శిక్షలున్నాయన్నారు. పత్రికా, భావ ప్రకటన స్వేచ్ఛ ఉండటం వల్లే బతుకుతున్నామని, లేదంటే ఫాసిజం వచ్చేదని చెప్పారు. చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఎక్కువగా ఫేక్‌న్యూస్ వేగంగా వ్యాపిస్తోందని, రాజకీయ నాయకుల నోళ్ల నుంచీ బూతుపురాణం వస్తోం దన్నారు. సోషల్ మీడియా అదుపు తప్పుతోందని, దాని నియంత్రణ అవసరమన్నారు. మీడియా కౌన్సిల్ ఏర్పాటు కావాలని సూచించారు. రఫీ మాట్లాడుతూ.. ప్రభుత్వాలను దించేది, ఎత్తేది సోషల్ మీడియా అని, అయితే బూతులు మాట్లాడటం సరికాదని తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలకు పరిష్కార మార్గాలు అన్వేషించాలని, అందుకు మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని పలువురు వక్తలు సూచించారు. సమావేశంలో టీశాట్ సీఈవో బి.వేణుగోపాల్ రెడ్డి, ప్రెస్‌క్లబ్ హైదరాబాద్ అధ్యక్షుడు వేణుగోపాల్ నాయుడు, వివిధ సంఘాల నాయకులు, జర్నలిస్టులు రమణ, మామిడి సోమయ్య, బసవపున్నయ్య, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



# కులం గురించి మాట్లాడితే సహించను

ప్రజా గొంతుక డెస్క్ కుల రాజకీయాలను తాను బలంగా వ్యతిరేకిస్తానని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పష్టంచేశారు. ఓ వ్యక్తి విలువను అతడి అర్హతలు నిర్ణయిస్తాయి కాని, అతడి కులం, మతం, భాష, లింగం నిర్ధారించవని చెప్పారు.శనివారం నాగ్‌పూర్‌లో జరిగిన సెంట్రల్ ఇండియా గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ స్నాతకోత్సవంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.తనకు ఓట్లు కురిపించినా, కుల రాజకీయాలు చేయనని చెప్పారు. ఈ సందర్భంగా 2024లో జరిగిన ఓ సభను గుర్తు చేసుకొంటూ కులం గురించి మాట్లాడే వారిని తరిమి కొడతానని ఆనాడు తాను అన్నానన్నారు. తాను రాజకీయాల్లో ఉన్నానని, తనను కుల నేతలు కలుస్తుంటారని చెప్పారు. 'కానీ, నేను నా దారిలోనే నడుస్తా. నాకు ఓట్లు పడచ్చు. పడకపోవచ్చు' అని పేర్కొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు సవాల్

ప్రజా గొంతుక డెస్క్ అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు స్పందించారు..ఏ ఊరుకు పోదాం? సంపూర్ణ రుణమాఫీ జరిగింది అంటే ముక్కు నేలకు రాస్తా.. లేదంటే మీరు రాయండి అంటూ ముఖ్యమంత్రికి సవాల్ చేశారు. ప్రజలకు క్షమాపణ చెప్పాలని.. ఎప్పటి లోగా సంపూర్ణ రుణమాఫీ చేస్తారో చెప్పాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.



# కాళేశ్వరం కాదది.. కూలేశ్వరం

ప్రజా గొంతుక డెస్క్ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఓరుగల్లును రాణి రుద్రమదేవి, సమ్మక్క సారలమ్మ వంటి యోధులు పాలించిన గడ్డ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి పురిటిగడ్డ వరంగల్ జిల్లా అని కొనియాడారు. ఈ ప్రాంతం అంటే తనకు ప్రత్యేక అభిమానం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మామునూరు ఎయిర్పోర్టు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం రూ.800 కోట్లతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్నామని అన్నారు. మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.8 లక్షల అప్పుల రాష్ట్రంగా బీఆర్ఎస్ మార్చిందని మండిపడ్డారు.ధనిక రాష్ట్రాన్ని కేసీఆర్ దివాళా తీయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉచిత కరెంటు ఇస్తున్నామని, డిస్కంలకు బకాయిలు పెట్టారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల రుణామాఫీలు చేశామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముఖ్య కారణం అయిన నియామకాలు చేపట్టి పూర్తి చేస్తున్నామని, ఒక్క ఏడాదిలోనే 55 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని అన్నారు.కడియం కావ్య ను ఎంపీగా గెలిపించి పార్లమెంటుకు పంపితే.. కేంద్రంతో కొట్లాడి వరంగల్ కు ఎయిర్పోర్టును, ఖాజీపేట రైల్వే డివిజన్ ను తీసుకు వచ్చిందన్నారు. లక్షల కోట్లు పెట్టి కాళేశ్వరం కట్టారని.. కనీసం మూడేళ్లు కూడా ఆ ప్రాజెక్టు ఆగలేదని మండిపడ్డారు. అది కాళేశ్వరం కాదని.. కూలేశ్వరం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ కట్టిన ప్రాజెక్టులు ఎన్నో.. బీఆర్ఎస్ కట్టినవి ఎన్నో తేల్చుకుందామని.. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలని సవాల్ విసిరారు.



# పవనూ.. నోరు అదుపులో పెట్టుకో

ప్రజా గొంతుక డెస్క్ పవన్ కళ్యాణ్ కు టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ గారికి ఉత్తరాది అహంకారం నుండి ఉత్తరాది ఉత్తమం అనే భావన వచ్చిందనితెలిపారు.ఆవిర్భావ సభ జనసేనదని, ఎజెండా బీజేపీది లా ఉందని విజయ్ అన్నారు. ఇతర రాష్టాల ను%శీ%చి వచ్చిన వారికీ మరి ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ చెందిన ఎంతో మందికి జీవనోపాధి ఇస్తున్నామని విజయ్ తెలిపారు.ఇతర భాషాలంటేనే...ఇతర రాష్ట్రాల భాషాల పై తమకు గౌరవం ఉందన్న విజయ్ అలా అని భాషని మాపై రుద్దాలని చూడటం సరికాదని అభిప్రాయపడ్డారు. మన తమిళ, తెలుగు మలయాళ భాషలను ఆయా హిందీ భాషలు ఉన్న రాష్ట్రంలో మూడో భాషగా పరిగణిస్తారా అని ప్రశ్నిచాంచారు.పవన్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడితే బాగుంటుందని సూచించారు.





# అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం

ప్రజా గొంతుక డెస్క్ ఆంధ్రా జాతిపిత, అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా అమరావతిలో 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.ఈమేరకు ఆదివారం పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో చంద్రబాబు ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నారాయణ, డూండీ రాకేశ్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఆమరణ దీక్షతో ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన మహనీయుడంటూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని గుర్తుచేశారు.ఆయన ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.



## రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్ నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ గ్రామంలో రేవంత్ రెడ్డి సభను ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేశారు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ధర్మసాగర్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ ఆధ్వర్యంలో టైర్లను కాల్చి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు, ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టే కళ్యాణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు నక్క రమేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు....




## ఎమ్మార్పీఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:

స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గములో జరుగు సభకు సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు ఎమ్మార్పీఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగినది ఎస్సీల ఏబీసీడీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ కోసం ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన చేసే క్రమంలో మమ్ములను ఎమ్మార్పీఎస్ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడానన్ని తీవ్రంగా నిరసిస్తూ ఖండిస్తున్నాం కావున ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ఉద్యోగ నియామకా ఫలితాలను విడుదల చేయాలి ప్రస్తుతం విడుదల చేసే ఫలితాలను కూడా నిలిపివేయాలి లేనిపక్షంలో రానున్న రోజుల్లో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని మరియు సీఎం రేవంత్ రెడ్డి ని రాజకీయ సమాధి చేస్తామని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాం అరెస్ట్ అయిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ తదితరులు అరెస్ట్ కావడం జరిగింది.



## వివాహ వేడుకలో పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు. మరియుకాంగ్రెస్‌పార్టీనాయకులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా: మార్చి:16

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం పేరూరు గ్రామ వాస్తవ్యులు యడవెల్లి సంతోష్.మైత్రి ల వివాహ వేడుకకి హాజరై ఆశీర్వదించిన సి పిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను.మరియు మిత్రులు ,కేతపల్లి మురళీ,కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పగిల్ల శివ,చేగొండి రవి యాదవ్,ఎడ్ల అంజి,షేక్ షాకీర్,షేక్ ఆర్మాన్ మాలిక్,దుబ్బ రాంబాబు,కంచోజు జానకిరామ్, విశ్వనాధుల సైధాచారి,పండు జిమ్,పగిల్లమహేష్,కేతపల్లి ప్రసాద్, కొమెర గిరి,తదితరులు పాల్గొన్నారు

## హరీష్ రావు జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





దళిత బిడ్డ తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గౌరవ గడ్డం ప్రసాద్ కుమార్ పైన అసెంబ్లీలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి మరియు హరీష్ రావు అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణలు చెప్పాలి - సూరంశెట్టి కిషోర్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ పిలుపుమేరకు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ దుర్గాప్రసాద్ ఆదేశాల మేరకు మధిర మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా వారి దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం జరిగింది ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ అసెంబ్లీలో దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్ ని ఎస్సి అనే నివంతోనే నెపంతో వివక్షతో జగదీశ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ ను ఉద్దేశించి మాట్లాడుతూ తనను అవమానపరుస్తూ పార్లమెంటరీ వ్యవస్థను ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగ వ్యవస్థను గవర్నర్ వ్యవస్థను అవమానపరుస్తూ అవహేళన చేస్తూ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అయినటువంటి గడ్డం ప్రసాద్ ని అవమానపరిచినందుకు దళిత జాతిని అవమానించినందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పైన చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని స్పీకర్ కి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు పారుపల్లి విజయ్ కుమార్ నిడమనూరు వంశీకృష్ణ, పత్తేపరపు సంగయ్య ఆత్మ కమిటీ డైరెక్టర్లు అల్లాడి గోపాలరావు, మైలవరపు లక్ష్మీ స్వాతి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు మోదుగు బాబు మాగం ప్రసాద్ కోట నాగరాజు మొండితోక సుధాకర్ రామారావు సిద్ధంశెట్టి సందీప్ మైలవరపు చక్రి యన్నం కోటేశ్వరరావు తన్నీరు రామకృష్ణ సూర్యదేవర కోటేశ్వరరావు, సాలిక సురేష్ మెండం ఎంకన్న, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు బాహటం వనజ, వనపర్తి కళావతి కోమాకుల రమా, కాంగ్రెస్ నాయకులు ఉట్ల రాంబాబు షేక్ గౌసిద్దీన్ ఎండి రహీం కరీముల్లా సంపసాల రామకృష్ణ, గడ్డం ప్రశాంత్ బొల్లె పోగు సత్యానందం జమీల్ పాష దూదేకుల జానీ ఆవుల శీను గుండా వీరారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించినకోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు మండల కేంద్రంలోని ధనలక్ష్మీ ఫంక్షన్ హాల్లో చొల్లేడు మాజీ ఎంపీటీసీ వనం నిర్మల యాదయ్య కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమంలో చొల్లెడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు దాసరి సుధాకర్ కుమార్తె వివాహం మహోత్సవంలో, పిఆర్ఆర్ గార్డెన్ లో గుండ్లోరి గూడెం గ్రామానికి చెందిన పర్రే నరసింహ కూతురు ఎంగేజ్మెంట్ కార్యక్రమములో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.అదేవిదంగా మండల కేంద్రంలోని నల్లగొండ రోడ్డులో నూతనంగా నిర్మించిన సిమెంట్ ఇటుకల ప్యాక్టరీని ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

## కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మల్లు భట్టి విక్రమార్క కాంగ్రెస్ పార్టీని అధికారంలో తీసుకురావడం కోసం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర పూర్తి చేసి రెండు సంవత్సరాలు అయినందున కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. మల్లు భట్టి విక్రమార్క పిఎ శ్రీనివాస్ మరియు మధిర పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు దివంగతులైనందున వారి ఆత్మలు శాంతించాలని కాంగ్రెస్ నాయకులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ.మార్చి 16న ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం పిప్పిరి గ్రామంలో ప్రారంభమైన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర..108 రోజులపాటు విజయవంతంగా కొనసాగి ఖమ్మంలో ముగిసింది. 108 రోజుల భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కాంగ్రెస్లో సరికొత్త ఊపు తీసుకువచ్చింది. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఆరోగ్యం క్షీణించిన లెక్కచేయకుండా భట్టి విక్రమార్క పాదయాత్ర చేశారు. 17 జిల్లాలు, 36 నియోజకవర్గాలు, 750 గ్రామాల మీదుగా నిర్విరామంగా 1350 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ప్రజాసమస్యలు తెలుసుకుంటూ ముందుకుసాగిన ఈ యాత్రకు ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభించింది. పాదయాత్రలో భాగంగా గిరిజనులు, ఆదివాసీలు బడుగు, బలహీన వర్గాలు మైనారిటీలు అట్టడుగు వర్గాలు, అణగారిన ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. భట్టి విక్రమార్క ప్రజలతో మమేకం అవుతూ వారికలో ఒకరిగా నిలుస్తూ,సమస్యల పరిష్కారానికి స్వాంతన కల్పిస్తూ యాత్ర కొనసాగించారు. భట్టి విక్రమార్క పాదయాత్ర కొనసాగిన నియోజకవర్గాల్లో పార్టీ క్షేత్రస్థాయిలో బలోపేతం కావడంతో పాటు.కేడర్ లో సరికొత్త జోష్ నెలకొంది. తెలంగాణ కాంగ్రెస్ నేతలందరికీ అప్పుడుగా ఉన్న భట్టి పాదయాత్ర నేతల ఐక్యతకు వేదికగా నిలిచింది. దాని ఫలితమే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కారణం అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిర్యాల వెంకటరమణ గుప్తా, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచేపల్లి సురేష్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫయాజ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోన ధని కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పారుపల్లి విజయ్ కుమార్, నిడమనూరు వంశీకృష్ణ పత్తేపరపు సంగయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్లు అల్లాడి గోపాలరావు మైలవరపు లక్ష్మీ స్వాతి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు తలుపుల వెంకటేశ్వర్లు మోదుగు బాబు మాగం ప్రసాద్, కోట నాగరాజు మొండితోక సుధాకర్ రామారావు సిద్ధంశెట్టి సందీప్ మైలవరపు చక్రి, యన్నం కోటేశ్వరరావు, తన్నీరు రామకృష్ణ సూర్యదేవర కోటేశ్వరరావు సాలిక సురేష్ మెండం ఎంకన్న, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు బాహటం వనజ వనపర్తి కళావతి కోమాకుల రమా కాంగ్రెస్ నాయకులు ఉట్ల రాంబాబు షేక్ గౌసిద్దీన్ ఎండి రహీం కరీముల్లా సంపసాల రామకృష్ణ గడ్డం ప్రశాంత్ బొల్లె పోగు సత్యానందం జమీల్ పాష దూదేకుల జానీ ఆవుల శీను గుండా వీరారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి జాతరకు హాజరైన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడు నియోజకవర్గం చండూరు మండలం తుమ్మలపల్లి గ్రామంలో శ్రీశ్రీ రామలింగేశ్వర స్వామి జాతర కు హాజరైన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.జాతరకు విచ్చేసిన రాజగోపాల్ రెడ్డి కి పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు,స్థానిక నాయకులుశ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అనంతరం వేదమంత్రాల మధ్య స్వామివారి రథాన్ని లాగి రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించిన రాజగోపాల్ రెడ్డి.రామలింగేశ్వర స్వామి దయవల్ల ఈ ప్రాంతం అంతా పచ్చని పంటలతో పిల్లాపాపలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలి అందరూ ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు.మీకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు రామలింగేశ్వర స్వామి కృపకు పాత్రుడనై ఉంటానన్నారు.



# ఎమ్మార్పిఎస్‌నిరసనదీక్షలుప్రారంభం.

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఎస్సిలల్లో ఎబిసిడి వర్గీకరణ పూర్తయ్యేవరకు గ్రూప్స్ ఫలితాలు నిలిపివేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పిఎస్) మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూఎస్సి వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్స్,మరియు అన్ని పోటీ పరీక్షల ఫలితాలను, ఉద్యోగ నియామకాలను నిలుపుదల చేయాలని ఆయన అన్నారు.చట్టం రాకముందే ఉద్యోగ నియామకాలు జరిగితే మాదిగ అభ్యర్థులు పదుల సంఖ్యలో ఉద్యోగాలను నష్టపోతారన్నారు.కావున ఎస్సి వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు అన్ని పోటీ పరీక్షల ఫలితాలను నిలిపివేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సామాజిక ఉద్యమకారుడు కట్టెల లింగస్వామి, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు శ్రావణ్ కుమార్ మాదిగ, మున్సిపాలిటీ అధ్యక్షుడు ఎర్ర శంకర్ మాదిగ,ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతమ్ మాదిగ, బోదుల లింగస్వామి,ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు ఉబ్బు వెంకటయ్య,బోయ దేవేందర్, ఊదరి నర్సింహ,బక్క శ్రీనాథ్, ఊదరి వెంకటేష్ మహాజన్, దొనకొండ కృష్ణ,గణేష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఇట్లు
బోయ లింగస్వామి మాదిగ
%వీ౯ూ% యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 16 :



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో వివిధ గ్రామాలలో ఈరోజు ఆదివారం భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సుమారు రూ.7.74 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ముందుగా కొత్తగట్టుసింగారం గ్రామంలో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మాందారిపేట లో సీసీ రోడ్లు, శాయంపేట మహాత్మాగాంధీ జ్యోతిభాపూలే పాఠశాలలో సీసీ రోడ్డు, శాయంపేట నాగసముద్రం నుండి పత్తిపాక వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పత్తిపాక, నేరేడుపల్లి, కాట్రపల్లి, గంగిరేణిగూడెం, వసంతాపూర్, కొప్పుల, జోగంపల్లి, పెద్దకోడెపాక, మైలారం గ్రామాల్లోని ఎస్సీ కాలనీలల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అదేవిధంగా, వసంతాపూర్ నుండి కొత్తపల్లిగోరి మండల కేంద్రం వరకు బీటీ రోడ్డు రెన్యువల్, పెద్దకోడెపాక డంపింగ్ యార్డు నుండి మూడువాగుల కట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు, పంచాయితీలు ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ప్రజల ప్రతీ అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందించేలా చూస్తానని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రతినిధులు,అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజా ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండలం ప్రజా ప్రతినిధులు అధికారులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాపన్నపేట లో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చి 16)





తెలంగాణ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ గారి పట్ల నిన్న అసెంబ్లీలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పాపన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవిందు నాయక్ ఆధ్వర్యంలో పాపన్నపేట చౌరస్తాలు జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజీ జెడ్పిటిసి మల్లప్ప, కొత్తపల్లి సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్త, మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మోల్ సాబ్ మరియు పార్టీమాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ పాషా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగంపేట్ నరేందర్ గౌడ్ ముఖ్య ఎండి చోటు నాయకులు తదితరులు ఉన్నారు.

# .ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 16( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండలం పెద్దపాడు గ్రామనికి చెందిన రాజు తండ్రి గుడిసె రాములు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 75000 రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు విక్రమ సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలకు హాజరైన ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 16:





మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామానికి చెందిన పెద్దపులి వీరమని దంపతుల కుమారుడు పెద్దపులి వినయ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖ సంఘ సేవకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి సంతోష గంగాధర్,అలాగే కొంతంన్ పల్లి గ్రామానికి చెందిన బాబు దంపతుల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండారి ముత్యాలు,గొల్లపల్లి పెద్ద నరసన్న,గుల్లయ్య గారి కిష్టయ్య,బిజిఆర్ అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, బండారి ప్రవీణ్,పెద్దపులి నరసింహులు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద ంలో మృతి చెందిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు సాయి మృతి దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



దుగ్గొండి మండల కేశవాపురం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బొంతల సాయి కుమార్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి మృతదేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, క్లస్టర్ బాధ్యులు, నియోజకవర్గ యూత్ కన్వీనర్, మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు, పాల్గొన్నారు,

# .పలువివాహ,నామకరణ,ఎంగేజ్మెంట్ వేడుకలలో పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 16( ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గంవీరాపురం, బిజ్వారం,చేనుగొనిపల్లి, గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హల్ లో జరిగిన వివాహ,నామకరణ, ఎంగేజ్మెంట్ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట పి ఏ సి ఎస్ ఛైర్మెన్ సుభాన్,మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ వేణుగోపాల్, మాజీ సర్పంచ్ పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ ప్రతినెల 1వ తేదీన ఇవ్వండి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 16( ప్రజా గొంతుక):



జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం తుమ్మల చెరువు గ్రామానికి చెందిన మండల సంఘం సభ్యులు శివరాజ్ కుమార్ మాట్లాడుతూ.. చేయూత పెన్షన్ ప్రతి నెల ఒకటవ తేదీన ఇవ్వాలి అన్నారు. లేటుగా ఇవ్వడం వలన మా దివ్యాంగుల మానవల్లికి చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని అంటున్నారు. ప్రభుత్వం ఈ సమస్య పై స్పందించి వెంటనే ప్రతి నెల ఒకటవ తేదీ ఇచ్చే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన కత్తి స్వామి-శ్రీలత దంపతుల కుమారుడు ఎమ్మెల్యే పి ఎ వంశీ-లక్ష్మీ ప్రసన్న లా వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వివాహానికిఆర్థికసాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 16 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన గుండు బాబు వివాహ వేడుకలో పాల్గొని వారికి తన సొంత డబ్బులు 5,000 వేల రూపాయలు అందజేసిన శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి.ఈ కార్యక్రమంలో సివిఆర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది.



# రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిక

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 16 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మండలంలోని ప్రగతిసింగారం గ్రామం నుండి 20 మంది బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు వారందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గ్రామ కూడలిలో పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు పార్టీలో చేరిన వారు పిట్టల రఘుపతి,బళ్ల సంతోష్, చిలుకల తిరుపతి, చిలుకల సతీష్,చిలుకల రవి, దైనంపల్లి ప్రకాష్ లతో పాటు మరో ఇరవై మంది ఉన్నారు.



# తెలంగాణలో మరో రహదారి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డులో కొల్లూరు ప్రాంతానికి సర్వీసు రోడ్డు నిర్మాణం కాబోతోంది. కొల్లూరులోని ఈదులనాగులపల్లి ఇంటర్‌ఛేంజ్ తర్వాత రైల్వే ట్రాక్ ఉన్నందున అక్కడ ఆరు లైన్ల ప్రధానం రోడ్డు మాత్రమే ఉంది. తాజాగా సర్వీసు రోడ్డుకు మార్గం సుగమం చేస్తూ రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. రైల్వే ట్రాక్‌పై కొల్లూరు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ పనులు తుదిదశకు చేతెలంగాణలో మరో రహదారి.. ఇక రయ్ రయ్‌మని దూసుకెళ్లడమే..నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డులో కొల్లూరు ప్రాంతానికి సర్వీసు రోడ్డు నిర్మాణం కాబోతోంది. కొల్లూరులోని ఈదులనాగులపల్లి ఇంటర్‌ఛేంజ్ తర్వాత రైల్వే ట్రాక్ ఉన్నందున అక్కడ ఆరు లైన్ల ప్రధానం రోడ్డు మాత్రమే ఉంది. తాజాగా సర్వీసు రోడ్డుకు మార్గం సుగమం చేస్తూ రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. రైల్వే ట్రాక్‌పై కొల్లూరు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ పనులు తుదిదశకు చేరుకున్నాయి. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.హైదరాబాద్‌లో చాలా ప్రాంతాలకు అనుసంధానం చేస్తూ.. తక్కువ సమయంలో ఎక్కువ దూరం ప్రయాణించే మార్గం నెహ్రూ ఔటర్ రింగ్ రోడ్డు అయితే ఈ రోడ్డుకు కొల్లూరు తర్వాత సర్వీసు రోడ్డు లేదు. దీంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్నాళ్లుగా ఈ సమస్య కొనసాగినప్పటికీ.ఇప్పుడు దానికి పరిష్కారం లభించనుంది. కొల్లూరులోని ఈదులనాగులపల్లి ఇంటర్‌ఛేంజ్ తర్వాత రైల్వే ట్రాక్ ఉన్నందున అక్కడ ఆరు లైన్ల ప్రధానం రోడ్డు మాత్రమే ఉంది. తాజాగా సర్వీసు రోడ్డుకు మార్గం సుగమం చేస్తూ రైల్వే ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం.. కొల్లూరు నుంచి పటాన్ పటాన్ చెరువు ప్రయాణం కాస్త కష్టంగా మారినప్పటికీ.. రైల్వే ఓవర్ బ్రిడ్జి, సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తయ్యాక ఈ ప్రాంతానికి ప్రజలకు రోడ్డు మార్గం మరింత మెరుగ్గా ఉండనుంది. ముఖ్యంగా.ఈ రోడ్డు ప్రాంతంలో గతంలో అనేక రద్దీలు,గుంతలు, రోడ్డు నిర్మాణంలో ఉన్న లోపాలు ప్రస్తుతం తొలగిపోనున్నాయి. ప్రజలు సౌకర్యంగా ప్రయాణించడానికి ఈ రోడ్డు ఎంతో ఉపయోగపడనుంది. ఈ సర్వీసు రోడ్డు నిర్మాణం పూర్తయ్యాక.ప్రజలు తమ రోజువారీ ప్రయాణంలో మరింత సౌకర్యాన్ని పొందుతారు. ప్రభుత్వ , ప్రైవేటు రంగాల సహకారంతో. హైదరాబాద్‌లోని ప్రాముఖ్యమైన ప్రాంతాలకు సమీపంలోని ఈ రోడ్డు మరింత ప్రజలకి ఉపయోగపడుతుంది

# ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రయత్నం విరమించుకోవాలి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



వర్గీకరణ వల్ల షెడ్యూల్ కులాల మనగడకే ముప్పు.ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలి.ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేస్తే సహించం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు,రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేయాలనే ప్రయత్నం మానుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ మేరకు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఇల్లందు మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి అధ్యక్షతననిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం అశాస్త్రీయమని,దీనిపై పాలకులు, పార్టీలు రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు.వర్గీకరణ వల్ల షెడ్యూల్ కులాల మనగడకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేయాలనే పాలకుల ప్రయత్నం ఉపసంహరించుకొని, ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్ పెంచేలా ప్రయత్నాలు ప్రారంభించాలని ప్రభుత్వానికి సూచించారు. రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రలో భాగంగానే వర్గీకరణ మార్గం సులువు కానున్నదని అన్నారు.వర్గీకరణ పై అసెంబ్లీలో చట్టబద్ధత చేయాలని ప్రయత్నిస్తే ప్రజా కోర్టులో ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.పాలకులు అత్యుత్సాహంతో ఎస్సీ వర్గీకరణ ను అసెంబ్లీలో చట్టం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా మాలమహానాడు కార్యకర్తలు ప్రత్యక్ష పోరాటాలకు, న్యాయ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇల్లందు మండల కేంద్రానికి చెందిన మాల మహానాడు నాయకుడు బేతమల్ల రవితేజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం, అతని దశదినకర్మ నేడు జరగనున్నడంతో మాల మహానాడు నాయకులు మానవతా దృక్పథంతో చలించి వితరణ చేసిన 50 కేజీల బియ్యం, కిరాణా సరుకులను రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,జిల్లా మహిళా కార్యదర్శి మద్దెటి జయ, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి,ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, జ్ఞాన సుందరం, వేమూరి సాల్మన్ రాజు,సందా ప్రవీణ్ కుమార్, గుర్రం బిక్షపతి, చెలిమెల బాబురావు, మలిపెద్ది కమలాకర్, చెన్నుమల్ల రామకృష్ణ, జిల్లా నాయకులు శనగ ప్రభాకర్, జీవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు కొండంత అండగా నిలుస్తుంది

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 16 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలో వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లోనే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. మొత్తం 20 మంది సీఎం రిలీఫ్ లబ్ధిదారులకు రూ.5,96,000/- విలువ గల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం కోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. లక్షలు ఖర్చు చేసి ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలల్లో చికిత్స చేయించుకోలేని వారికి సీఎంఆర్ఎఫ్ పథకం కొండంత అండగా నిలుస్తుందన్నారు కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, మండల పార్టీ అధ్యక్షులు దుదిపాలబుచ్చిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చల్లా చక్రపాణి, బాసని చంద్రప్రకాష్, మాజీ సర్పంచ్ అబ్బుప్రకాష్ రెడ్డి, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మాలమహానాడునాయకులమానవత్వం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,ఇల్లందు నియోజకవర్గం,ఇల్లందు మండల కేంద్రంలోని మాల మహానాడు నాయకులు బేతమల్ల రవితేజ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఆ కుటుంబానికి కొంత బాసటగా నిలవాలనే దృక్పథంతో దశదినకర్మకు కొంతమేర సహాయం చేయాలనే ఉద్దేశంతో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ నాయకులు,ఇల్లందు నియోజకవర్గ కమిటీ నాయకుల సహాయ సహకారాలతో ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం,కిరాణా సరుకులు అందజేసి,జాతీయ మాల మహానాడు నాయకులు మానవత్వం చాటుకున్నారు.దానిలో భాగంగా 16-03-2025,ఆదివారం నాడు ఇల్లందు మండల పర్యటనకు విచ్చేసిన జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేతుల మీదుగా బేతమల్ల రవితేజ కుటుంబ సభ్యులకు బియ్యము, కిరాణా సరుకులను మానవతా దృక్పథంతో అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్, ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు,ఇంచార్జ్ కాలే పుల్లయ్య, జ్ఞాన సుందరం, వేమూరి సాల్మన్ రాజ్,సంద ప్రవీణ్ కుమార్, గుర్రం బిక్షపతి,చెలిమెల బాబురావు, మలిపెద్ది కమలాకర్,చెన్నుమల్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనుల శంఖుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 16, కొండమల్లేపల్లి.







కొండమల్లేపల్లి మండల కేంద్రంలో వివిధ కాలనీలో 90 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శంకుస్థాపన చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఎమ్మెల్యే గారిని శాలువాతో సత్కరించారు.అనంతరం కొండమల్లేపల్లి మండల పరిధిలోని జానిగాని తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో గ్రామాలకు మహర్దశ వచ్చిందన్నారురాష్ట్రంలో గత పాలకుల చేతుల్లో నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన అనేక గ్రామాలు కాంగ్రెస్ పాలనలో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే దిక్సూచిగా మారిందన్నారు.గ్రామాభివృద్ధి కోసం ఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను గ్రామ ప్రజలందరికీ చేరే విధంగా కృషి చేస్తామన్నారు.అనంతరం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీరామ ట్రేడర్స్ (సిమెంట్ %౦% హార్డ్ వేర్) షాప్ ను ప్రారంభించి, షాప్ యజమానికి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, %గాజు% చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,%జజు% జీవన్,%గాజు%,మాజీ జడ్పీటీసీ సలహాదారుడు యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వేంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ నీలం శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ గంధం సురేష్,యువ నాయకులు,ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి పేదింటికి వరం ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 16, కొండమల్లేపల్లి.







దేవరకొండ పట్టణ పరిధిలోని ఎమ్మెల్యే గారి అధికారిక క్యాంపు కార్యాలయంలో నియోజక వర్గంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 173మంది బాధితులకు మంజూరైన 30 లక్షల రూపాయల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థిక సహాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు.సీఎం సహాయనిధి పథకం కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు..ఈ నిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గారు సూచించారు.ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సహాయం అందించే ఈ విధానం రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదని వారు అభిప్రాయపడ్డారు.రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా అందించే వైద్య సేవల పరిమితిని 5 లక్షల నుంచి 10 లక్షల రూపాయలకు ప్రభుత్వం పెంచిందని అన్నారు.అనంతరం కొండమల్లేపల్లి మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారాక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, %గాజు% చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు,మండల పార్టీ అధ్యక్షులు,మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# 172వారాలుగా విజయవంతంగా వారాంతపు అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం చర్ల వారి అధ్వర్యంలో నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 172 వ వారం కార్యక్రమంలో భాగంగా.కీర్తిశేషులు జగిడి వరలక్ష్మి జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు శ్రీమతి శ్రీ జగిడి రామారావు కనకమ్మ దంపతులు పంపిన 4,000/వితరణ తో చర్ల శాంతి భవన్ సమీపంలోని రౌతు నర్సింహారావు కాంప్లెక్స్ తాళ్ళూరి గార్డెన్స్ వద్ద సుమారు 250 మందికి అన్న సంతర్పణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రతీ ఆదివారం చర్లలో జరిగే సంతకు వచ్చిన పేదల ఆకలి తీర్చడానికి చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో ఔన్నత్యంతో కూడుకున్నదని, ప్రతీ ఒక్కరూ కూడా తమ బాధ్యతగా ముందుకొచ్చి తమతమ శుభకార్యాలను.జ్ఞాపకార్ధ కార్యాలను ఈ పేదవారి దీవెనలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అన్నదాతల కుటుంబ సభ్యులతో పాటూ,సంస్థ సభ్యులు తమ సేవలందించారు.

# జగదీశ్వర్ రెడ్డి,కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 16:



మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమంతో పాటు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి,కేటీఆర్ దిష్టిబొమ్మలను శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో, కేంద్రంలోని ప్రధాన రహదారిపై దగ్నం చేశారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, మరియు మండలంలోని నాయకులు, చింతల వెంకటరామి, మాధవరెడ్డి, కామిని శ్రీనివాస్ ,వారాల గణేష్,కొడకాంచి శ్రీనివాస్ గౌడ్,బిచ్చుంద అంజయ్య, తిరుపతి రాథోడ్,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఐజ మండల కేంద్రం లో హరి డాన్స్ స్టూడియో ప్రారంభం.

–బీఆర్ఎస్వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 16( ప్రజా గొంతుక):





జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మున్సిపాలిటీ లో తెలంగాణ చౌరస్తా సమీపంలో లో నరేంద్ర ఆహ్వానం మేరకు డాన్స్ మాస్టర్ హరికృష్ణ ఏర్పాటు చేసిన డాన్స్ స్కూల్ ప్రారంభం చేసిన జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య అనంతరం మాట్లాడుతూ.. డాన్స్ విద్యార్థులు బాగా రానించి రాష్ట్ర వీలైతే దేశ స్థాయి లో కూడా బాగా నృత్యం చేసి మన ఊరికి, జిల్లా కు మంచి పేరు తేవాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తులసి గౌడ్, బీజేపీ పట్టణం %ద% మండలం అధ్యక్షులు కంపాటి భగత్ రెడ్డి , గోపాలకృష్ణ, నాయకులు లక్ష్మణ్ గౌడ్, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 16( ప్రజా గొంతుక):





మల్దకల్ మండలం బూడిదపాడు గ్రామంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల. కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో ఎన్ఆర్ఈజిఎస్ పథకం ద్వారా 5 లక్షల నిధులతో విడుదల అయిన సీసీ రోడ్లకు అమరవాయి మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి,అమరవాయి తూమ్ కృష్ణారెడ్డి గ్రామంలో సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి సహకారంతో బూడిదపాడు గ్రామానికి ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 5 లక్షలు,అమరవాయి గ్రామానికి 10 లక్షలు సీసీ రోడ్లకు నిధులు మంజూరు అయినట్లు మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి తెలిపారు.గ్రామీణ పట్టుకొమ్మలే నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతాయని అన్నారు. బూడిదపాడు గ్రామానికి సిసి రోడ్లు మంజూరు కావడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.ఈసందర్భంగా బూడిదపాడు గ్రామ ప్రజలు మీడియా ద్వారా మాట్లాడుతూ.... గ్రామంలో వర్షాకాలం వచ్చిందంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళమని, అలాంటి పరిస్థితులు కనుమరుగయ్యే విధంగా అమరవాయి మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి,తూమ్ కృష్ణారెడ్డి ఇద్దరు కలిసి ఎమ్మెల్యేకృష్ణమోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోవడంతోమా బూడిదపాడు గ్రామానికి సీసీరోడ్లకు నిధులు మంజూరు కావడంపై ఆనందంగా ఉందని అన్నారు.ఈ సందర్భంగా బూడిదపాడు గ్రామ ప్రజలుఎమ్మెల్యేబండ్ల.కృష్ణమోహన్ రెడ్డికికృతజ్ఞతలుతెలిపారు.ఈకార్యక్రమంలో బికెఎంఆర్ యూత్ లీడర్ అమరవాయి మహేష్, బూడిదపాడు గ్రామ మాజీ వార్డు మెంబర్ వీరేష్, అంజనేయులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమి ఆక్రమణదారుల పట్ల రెవెన్యూ అధికారులు చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమినీ అక్రమంగా ఆక్రమించి నిర్మించిన ఇళ్లను తక్షణమే కూల్చివేయాలి.ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించిన వారిపై రెవెన్యూ వారు ఎందుకు కేసు నమోదు చేయడం లేదనేది రెవెన్యూ వారు ప్రజలకు సమాధానం చెప్పాలి.రెవిన్యూ వారు పెట్టిన హెచ్చరిక బోర్డుని పీకి వేసిన వ్యక్తులపై రెవెన్యూ వారు ఎందుకు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించలేదనేది ప్రజలకు రెవెన్యూ వారు సమాధానం చెప్పాలి.ప్రభుత్వ భూముల ఆక్రమనదారుల పట్ల చర్ల మండల రెవెన్యూ అధికారుల మెతక వైఖరిని నశించాలి. లో కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ హెచ్చరిక బోర్డును దొంగతనంగా పీకిన వ్యక్తులపై తక్షణమే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలి. లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వం భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించిన అక్రమ దారుల పై రెవెన్యూ అధికారులు తక్షణమే కేసు నమోదు చేయాలి.శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని దొంగతనంగా కరెంటు పెట్టుకుంటున్నారని తెలిసినా పట్టించుకోని విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలి.విద్యుత్ అధికారులు నిలిపివేసిన కరెంటు మళ్లీ ఆ మీటర్లలోకి ఎట్లా వస్తుందనేది విద్యుత్ అధికారులు సమాధానం చెప్పాలి.తక్షణమే మళ్లీ లోని కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిలో రెవిన్యూ వారు కొత్త హెచ్చరిక బోర్డులు నియమించాలి.బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ డిమాండ్.చర్ల మండలంలో రెవిన్యూ అధికారులు గతంలో జారీచేసిన ఆదేశాలను ధిక్కరించిన ప్రభుత్వ భూమి ఆక్రమణదారుల పట్ల రెవిన్యూ ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని డివిజన్ కమిటీ పిలుపులో భాగంగా బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై ల్యాండ్ ఎన్క్రోచ్మెంట్ యాక్ట్ 1905 చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించలేని చర్ల ఎమ్మార్వో పై జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఆయన అన్నారు.చర్ల కేంద్రం లోనీ లోనీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమినీ అక్రమంగా ఆక్రమించి నిర్మించిన ఇళ్లను తక్షణమే కూల్చివేయాలనీ అన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించిన వారిపై రెవెన్యూ వారు ఎందుకు కేసు నమోదు చేయడం లేదనేది రెవెన్యూ వారు ప్రజలకు సమాధానం చెప్పాలని రెవిన్యూ వారు పెట్టిన హెచ్చరిక బోర్డుని పీకి వేసిన వ్యక్తులపై రెవెన్యూ వారు ఎందుకు పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయించలేదనేది ప్రజలకు రెవెన్యూ వారు సమాధానం చెప్పాలనీ ప్రభుత్వ భూముల ఆక్రమనదారుల పట్ల చర్ల మండల రెవెన్యూ అధికారుల మెతక వైఖరిని నశించాలనీ అన్నారు. లో కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిలో ఏర్పాటు చేసిన రెవెన్యూ హెచ్చరిక బోర్డును దొంగతనంగా పీకిన వ్యక్తులపై తక్షణమే పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయాలనీ లోని శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వం భూమిని ఆక్రమించి ఇల్లు నిర్మించిన అక్రమ దారుల పై రెవెన్యూ అధికారులు తక్షణమే కేసు నమోదు చేయాలనీ శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని దొంగతనంగా కరెంటు పెట్టుకుంటున్నారని తెలిసినా పట్టించుకోని విద్యుత్ అధికారుల నిర్లక్ష్య వైఖరి నశించాలనీ అన్నారు.విద్యుత్ అధికారులు నిలిపివేసిన కరెంటు మళ్లీ ఆ మీటర్లలోకి ఎట్లా వస్తుందనేది విద్యుత్ అధికారులు సమాధానం చెప్పాలనీ తక్షణమే మళీ లోని కన్యకా పరమేశ్వరి దేవి ఆలయ ప్రభుత్వ భూమిలో రెవిన్యూ వారు కొత్త హెచ్చరిక బోర్డులు నియమించాలనీ డిమాండ్ చేసారు.లేనియెడల ప్రభుత్వ భూములను కాపాడుకునే దానికోసం ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు.

# భూమిలో పేదలందరికీ ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలి సిపిఎం రాష్ట్రకమిటీ సభ్యులు నారి ఐలయ్య డిమాండ్.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 16, కొండమల్లేపల్లి.



కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 115 భూమిలో పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య డిమాండ్ చేశారు. ఆదివారం రోజున ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వే నిర్వహిస్తున్న కార్యక్రమం సందర్భంగా మాట్లాడుతూలి కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గత 20 సంవత్సరాలు నుండి గుడిసెలు వేసుకొని నివాసముంటున్న భూమిలో కొంతమందికి పట్టాలు ఇవ్వలేదని వెంటనే పట్టాలు ఇవ్వాలని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ పేరుతో నిర్మిస్తున్న ఇండ్లను కట్టించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ ప్రాంతంలో, 25 సంవత్సరాలుగా పేదలు ఎదుర్కొంటున్న మంచినీటి విద్యుత్ డ్రైనేజీ రోడ్ల నిర్మాణం చేయాలని కోరారు మల్లెపల్లి మండల కేంద్రంలో కొన్ని ప్రాంతాల్లో ముఖ్యంగా పాత ఊరిలో రోడ్లు డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉందని అలాగే వినాయక నగర్ లో బండ మీద మంచినీటి సమస్య ఏర్పడిందని దీని మూలంగా ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ గ్రామంలో కొంతకాలంగా ఉపాధి హామీ పనులు కల్పించడం లేదని వెంటనే ఉపాధి పనులు ప్రారంభించి గ్రామంలో జాబు కార్డు ఉన్నవారందరికీ పని కల్పించి ఆదుకోవాలని పరిశీలన బృందం దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న సంతలో రైతుల కోసం సొంతకొచ్చే ప్రజల కోసం కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ముఖ్యంగా నీరు నీడ సౌకర్యం కల్పించాలని ముఖ్యంగా ఈ గ్రామంలో చాలా మంది పేదలకు చాలాసార్లు దరఖాస్తులు పెట్టుకున్న నేటికీ ఇవ్వడం లేదని అర్హులైన పేదలందరికీ పెన్షన్లు ఇవ్వాలని అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ నెల 24న ఎంఆర్ఓ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ మండల కార్యదర్శి మొగుళ్ళ శ్రీనివాస్ మాజీ మండల కార్యదర్శి లక్ష్మణ్ నాయక్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కావాలి కృష్ణయ్య.సత్యనారాయణ చారి.బి లక్ష్మమ్మ.జీ రమాదేవి శంకరాచారి నార బత్తుల వెంకటయ్య,గుంటోజు సుజాత. కలమ్మ.నిషిత తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికల కళాశాల వసతి గృహంసందర్శన

ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆధ్వర్యంలో

ప్రజా గొంతుక/షాద్ నగర్



షాద్‌నగర్ నియోజకవర్గంలో గల గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్, షాద్‌నగర్ డివిజన్ నాయకులు శ్రీను, అరుణ్, రాజేష్, సునీల్ మరియు ఇతర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.ఏఐఎస్ఎఫ్ నాయకులు వసతి గృహంలోని పరిస్థితులను పరిశీలించి, బాలికలకు అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఆరోగ్యం, పోషణ మరియు విద్యా వ్యవస్థలపై సమగ్ర వివరాలు సేకరించారు. వారు గిరిజన బాలికలతో మాట్లాడి, వారి సమస్యలు మరియు అవసరాలను అర్థం చేసుకున్నారు. బాలికలు ఎదుర్కొంటున్న సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారం కోసం చర్చించారు. వసతి గృహంలోని సదుపాయాలను మెరుగుపరచడం.విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, యూనిఫార్మ్ మరియు ఇతర విద్యా సామగ్రిని అందించడం.బాలికల ఆరోగ్యం, భద్రత, మరియు పోషణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం.ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరడం.ఏఐఎస్ఎఫ్ నాయకులు గిరిజన బాలికల విద్యా భవిష్యత్తును మెరుగుపరచడానికి తగిన మద్దతు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు.



# .పలు వివాహా, నామకరణ, మహోత్సవానికి హాజరైన...

మాజీ జడ్పీటీసీ, బాసు శ్యామల, జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు హనుమంతు నాయుడు, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 16( ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం పలు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరై,నూతన వధూవరులను అక్షింతలు వేసి, ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం,గద్వాల మండలం చేనుగొని పల్లి గ్రామంలో జరిగిననామకరణమహోత్సవానికి,హాజరై,చిన్నారినిఆశీర్వదించారు.వీరివెంటఎస్.రామునాయుడు,గంజిపేట రాజు,కంగారు తిమ్మప్ప,శ్రీ రాములు,వెంకటేష్,ఆకుపోగు రాజు,మన్యం,శివ,రంజిత్, ప్రవీణ్ కుమార్,మురళీ,గంగాధర్,కామేష్ లు తదితరులు పాల్గొన్నారు

# ఏకగ్రీవం చేసిన మా ఊరికి అన్యాయ మేజరిగింది

సర్పంచ్ తన పొలం నుండి నీళ్లు ఇవ్వాల్సిన దుస్థితి క్రాంట్రాక్టర్ కన్నీలు చెల్లింపులు గాలిలో.

“మాజీ ఎమ్మెల్యే మాటలు.. గాలి మాటలే గ్రామ యువకుడు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్..









రంగారెడ్డి జిల్లా కొందుర్గ్ మండలం లక్ష్మీదేవుని పల్లి గ్రామ పంచాయతీ ప్రజలు గత ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఓటేయడానికి అంగీకరించారు. ఊరిని అభివృద్ధి పథంలో నడిపించాలనే సంకల్పంతో, మాజీ ఎమ్మెల్యే ఇచ్చిన హామీపై నమ్మకం ఉంచారు. ఆయన తేల్చి చెప్పిన మాటు “ఏకగ్రీవం చేస్తే ఎమ్మెల్యే నిధులతో పాటు టీఆర్ఎస్ పార్టీ ఫండ్ నుంచి రూ. 25 లక్షలు ఇస్తాం.” అని చెప్పి ఎన్నికలు ముగిసాక ఆ మాట గాలిలో కలిసిపోయింది. నిధులు రాలేదు.. నిరాశలో గ్రామం ఎన్నికల అనంతరం ఊరి అభివృద్ధికి ఒక్క పైసా కూడా విడుదల కాలేదు. ప్రభుత్వం ఇచ్చే నజరానా కూడా రాకపోవడంతో గ్రామపంచాయతీ పాలకవర్గం తీవ్ర నిరాశలో ఉంది. పంచాయతీకి ఫండింగ్ లేకపోవడంతో చాలా ప్రాజెక్టులు నిలిచిపోయాయి. ఒకానొక సందర్భంలో మిషన్ భగీరథ కింద నీళ్లు రావాల్సి ఉండగా, రాకపోవడంతో ఊరి ప్రజలకు కనీసం త్రాగునీళ్లు కూడా అందకపోవడంతో సర్పంచ్ పసుపుల నర్సింలు వ్యక్తిగతంగా తన పొలంలోని బోర్ నుంచి పైప్‌లైన్ వేసి గ్రామానికి నీళు అందించారు. నాయకులు మాట తప్పినా, తన ఇజ్జతను కాపాడుకునేందుకు సర్పంచ్ ముందుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది.ప్రజా సేవకు, అభివృద్ధికి ప్రతి గ్రామానికి పంచాయతీ భవనం ఎంతో అవసరం. కానీ, భవనం నిర్మాణం నిధులు లేక అర్థాంతరంగా ఆగిపోయింది అంగన్ వాడి భవనాన్ని గ్రామ పంచాయతీ భవనం గా మార్చుకోని నడుపుతున్నారు.మహిళా సంఘం భవనం కూడా అదే పరిస్థితి కాంట్రాక్టర్ కన్నీళ్లు.. చెల్లింపులు గాలిలోగ్రామంలోని రహదారుల పరిస్థితి మెరుగుపర్చాలనే లక్ష్యంతో ఇద్దరు యువకులు దామోదర్,శివ ఐదులక్షలు, సర్పంచ్ నర్సింలు ఒక ఐదు లక్షలు రూపాయలతో సీసీ రోడ్డు పనులను స్వయంగా చేపట్టారు. మూడు సంవత్సరాలు గడిచినా, ప్రభుత్వం ఆ చెల్లింపులను ఇప్పటి వరకు విడుదల చేయలేదు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ఆ యువకులు, మరియు సర్పంచ్ డబ్బులు తిరిగి వస్తాయన్న నమ్మకంతో ఎదురు చూస్తూ.. ఇప్పుడు మిత్తులు కట్టలేక నిలవలేని పరిస్థితికి వచ్చారు. ప్రజా సంక్షేమానికి హామీలు.. కానీ నిధులేమీ లేవు ఎన్నికల ముందు ఇచ్చే మాటలు, ఎన్నికల తర్వాత మర్చిపోతున్న రాజకీయ నాయకుల వైఖరి ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఈ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చిన నాయకులు, ఇప్పుడు కనీసం గ్రామస్థుల గోడును పట్టించుకునేందుకు కూడా ముందుకు రావడం లేదు.గ్రామానికి న్యాయం జరగాలంటే ఎవరు ముందుకు వస్తారు? లక్ష్మీదేవుని పల్లి గ్రామ ప్రజలు తమ సమస్యలను ఎవరైనా పట్టించుకుంటారా? అనే అనుమానంలో ఉన్నారు. అభివృద్ధి పేరుతో హామీలు ఇచ్చి మరీ ఇలా మోసం చేయడం ఎంత వరకు సమంజసం? అని వారు వాపోతున్నారు దయచేసి ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే అయినా మా గ్రామాన్ని పట్టించుకుని న్యాయం చేయాలని వారు కోరుతున్నారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



దుగ్గొండి మండలం బంధంపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు లింగుదారి ఉమా బాబురావు కుమార్తె కళ్యాణి–అబీనేష్ గార్ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, దుగ్గొండి మండల కాంగ్రెస్ నాయకులు, బంధం పల్లి కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం

కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం బిఆర్ఎస్ నాయకులు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు క్షమాపణ చెప్పాలి శంషాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు: గడ్డం శేఖర్ యాదవ్ ప్రజా గొంతుక /శంషాబాద్,





పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్ పిలుపుమేరకు ఈరోజు ఉదయం శంషాబాద్ మండలం మున్సిపాలిటీ పరిధిలో గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ మరియు జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను దహనం చేయడం జరిగింది.కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ, రాజ్యాంగబద్ధంగా స్పీకర్ పదవికి గౌరవం ఇవ్వకుండా, ఒక దళిత నాయకుడైన గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండించాల్సిన అంశమని పేర్కొన్నారు. ఈ విధమైన వ్యాఖ్యలు అసెంబ్లీ గౌరవాన్ని తగ్గించడమే కాకుండా, దళితుల మనోభావాలను దెబ్బతీస్తాయని అభిప్రాయపడ్డారు.కాంగ్రెస్ పార్టీ తరపున సంబంధిత నాయకులు తక్షణమే క్షమాపణ చెప్పాలని, ఇలాంటి వ్యాఖ్యలు ఇకపై పునరావృతం కాకుండా ఉండాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నవారుజల్ పల్లి నరేందర్, సంజయ్ యాదవ్, మైలారం సులోచన, కోటేష్ గౌడ్, బంగారం కుమార్, కారుకొండ రమేష్, తొంట అశోక్, గణేష్ నాయక్, ఫక్రుద్దీన్, దేవరకొండ రమేష్ యాదవ్, రాములు నాయక్, నజీర్ భాయ్, ప్రభాకర్, శ్రీధర్ యాదవ్, పరమేష్, అంజయ్య యాదవ్, మీట్టు గణేష్, గౌస్, అజీజ్, దేవేందర్, రాకేష్, సంజు, అక్రమ్ భాయ్, మని, జగదీశ్, అభిషేక్, ఇమ్రాన్. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎస్‌యూఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీ రుణాలు అందించాలి..

– జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లాలో ఫోటో, వీడియో గ్రాఫర్లకు సబ్సిడీ రుణాలు అందించాలని పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అన్నారు. ఆదివారం ఎన్టిపిసి లోని జ్యోతి భవన్ లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ కు పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్ లు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా ఫోటో వీడియోగ్రాఫర్లు ఎప్పటికప్పుడు నూతనంగా కెమెరాలను కొనుగోలు చేయాల్సి వస్తుందని అన్నారు. కెమెరాల కొనుగోలుకు, స్టూడియోల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలు అందించేలా కృషి చేయాలని కోరారు.బ్యాంకర్లు షూరిటీల పేరు తో జాప్యం చేస్తున్నారని తెలుపగా,బ్యాంకర్ల తో సమావేశం ఏర్పాటు తొందరగా రుణాలు ఇచ్చేవిధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ కోశాధికారి అల్లం సతీష్,నాయకులు బత్తుల రాజు,సౌత్ కారి చంద్రకాంత్,కొత్తూరి సదయ్య,అంగజాల మల్లయ్య,తుమ్మ కళ్యాణ్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వివాహ శుభకార్యాలలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన లక్ష్మీనారాయణ గౌడ్

ప్రజా గొంతుక/షాద్ నగర్

షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వర్కాల లక్ష్మీనారాయణ గౌడ్ వివాహ శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగిళ్ల జంగయ్య, కానుగుల భాస్కర్, నాగిళ్ల నరసింహ, పిట్టల నాగులు, కావలి చిన్న రాములు మరియు వివిధ పార్టీల నాయకులు,ఎడమ చిన్న నరసింహారెడ్డి, కావలి యాదయ్య, పెద్ద నరసింహ తదితరులు పాల్గొన్నారు.లక్ష్మీనారాయణ గౌడ్ వధూవరులకు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తూ హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ రాజమోని మధుసూదన్ గౌడ్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగిళ్ల జంగయ్య, కానుగుల భాస్కర్, నాగిళ్ల నరసింహ, పిట్టల నాగులు, కావలి చిన్న రాములు, వివిధ పార్టీల నాయకులు ఎడమ నరసింహారెడ్డి, కావలి యాదయ్య, పెద్ద నరసింహ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా లక్ష్మీనారాయణ గౌడ్ వధూవరులకు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న అన్ని పార్టీల నాయకులు వధూవరులకు మంచి భవిష్యత్తును కోరుకున్నారు.



# కుల సంఘాల అభివృద్దే ధ్యేయం..ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూ. 5 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన రెడ్డి సంక్షేమ సంఘ భవనాన్ని స్థానిక నాయకులతో మరియు రెడ్డి సంఘ నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావుఅనంతరం ఎమ్మెల్యేను రెడ్డి సంఘ నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సదయ్య సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రం రెడ్డి మాజీ జెడ్పిటిసి లంక సదయ్య రెడ్డి సంఘం మండల అధ్యక్షులు వీరారెడ్డి, ఎండి మునీర్ సబ్బని రాజమల్లు మాదాసి సతీష్ బంగారు రమేష్ రణవేన శ్రీనివాస్, దేవేందర్ రావు,రవి,సునీల్ రావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.





# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారత్ సంకల్పంతో చేపట్టిన స్వచ్ఛభారత్ అమోఘం.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్లికిచెర్ల గ్రామ పరిధిలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో బండేల్కిచెర్ల గ్రామ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ భారత్ సంకల్పంతో చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమను నిర్వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ టెలికాం బోర్డ్ మెంబర్ ఘనపురం వెంకటయ్య,బీజేపీ కుల్కచర్ల మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్,దిశ కమిటీ మెంబర్ జానకిరాం చౌహన్,బీజేపీ నాయకులు శ్రీశైలం,తెలుగు అంజి, నాగమోల్ల అంజి,మల్లేష్ గౌడ్, ఇప్పటి రామకృష్ణ,గొట్టికే శ్రీను, మహేష్,నర్సింలు,ఉప్పులంచి నర్సింలు,ఉప్పు లంచ్ నరేందర్, పోమాల నరేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చివరి ఆయకట్టు వరకు నీరందిస్తాం..రైతన్నల పంట పొలాలను ఏండనివ్వం..

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





చొప్పదండి మండల మీదుగా ఉన్న రేవేల్లె కెనాల్ ను సందర్శించి పెద్దపల్లి నియోజకవర్గానికి సాగు నీరందించడానికి కెనాల్ నీటిని పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పెద్దపల్లి నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు రైతుల పంట పొలాలకు నిక్కచ్చిగా సాగునీరు అందించాలని అధికారులను ఆదేశించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు అనంతరం కెనాల్ నీటి పారుదలకు సంబంధించిన లాగ్ పుస్తకాలను పరిశీలించి నీటి పారుదల శాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే విజయరమణ రావుఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ మంత్రి,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిది,రామచంద్రపురం మార్చ్ 16,



బి ఆర్ ఎస్ పార్టీ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు నిన్న రామచంద్రపురం మండల్ తెల్లాపురం మున్సిపాలిటీలోని ఎం ఐ జి ఫేస్ 2,విద్యుత్ నగర్ లో ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు, తెల్లాపురం మున్సిపల్ ఎక్స్ చైర్ పర్సన్ పెళ్లిరోజు సందర్భంగా లలితా సోమిరెడ్డికి, ఇంటికి వెళ్లి లలితా సోమిరెడ్డి దంపతులను శాలువా ఏసి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు, విద్యుత్ నగర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు, తర్వాత మీడియాతో మాట్లాడారు, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తో పాటు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే రసమయ బాల కిషన్, పటాన్చెరు ఎక్స్ ఎమ్మెల్యే సత్యనారాయణ, క్రాంతి కుమార్,గువ్వల బాలరాజు, భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎం డీ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మాదిరి పృథ్వీరాజ్, మాజీ కార్పొరేటర్ తొండ అంజయ్య, బీహెచ్ఈఎల్ మాజీ ఐ ఎన్ టి సి ప్రెసిడెంట్ జి ఎల్లయ్య, బుచ్చిరెడ్డి, తెల్లాపురం మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్లు, ముస్లిం మైనార్టీ సోదరులు కమిటీ పెద్ద కార్యకర్తలు, మాజీ వార్డ్ మెంబర్స్ టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు ఇతర పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# హలో శుభోదయం లో ఎమ్మెల్యే జారే

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజా గొంతుక మార్చి 16 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

ములకలపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఉదయం హలో శుభోదయం కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ.ఈ సందర్భంగా గ్రామ పరిశుభ్రతకై ప్రాథమిక పాఠశాల పరిసరాలలోని వీధులలో ఉన్న చెత్తను ఆయనే స్వయంగా స్థానికుల తో కలిసి చీపురు పట్టుకొని తొలగించడం జరిగింది.గ్రామాలను పరిశుభ్రంగా మనమే ఉంచుకోవాలని అన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ప్రజలకు వ్యాధులు ప్రబలకుండా ఉంటుందని,ప్రజలే స్వయంగా విధులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు.ఆనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఎన్ఆర్ఈజీఎస్,ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల్లో కోటి 30 లక్షల వ్యయం తో మంజూరైన సీసీ రోడ్ల కు శంకుస్థాపనలు చేశారు.ఆనంతరం పలు కుటుంబాలను పరామర్శించి శుభ కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రేవతి,పిఆర్ ఏఇ సురేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్ రావు,జిల్లా నాయకులు బత్తుల అంజి,కారం సుధీర్,కణితి సత్యనారాయణ,కరుటూరి కృష్ణ,పువ్వాల మంగపతి,శనగపాటి రవి,గాదె తిరుపతి రెడ్డి,శనగాపాటి అంజి, కొప్పుల రాంబాబు,వల్లపు మహేష్,మడకం శ్రీను,సురభి రాజేష్,నాగేశ్వరరావు,దుగ్గి సంపత్,నల్లి రాము,పాలకుర్తి సుమీత్,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు కలిసిమెలిసి పనిచేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలి

ది సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ కన్నులపండువగా క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి16) సూర్యాపేట:





పట్టణంలోని క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంతో కలిసి మెలిసి పనిచేసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ది సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం నాడు సూర్యాపేట క్లాత్ మర్చంట్ అసోసియేషన్ కమిటి సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గండూరి కృపాకర్ మాట్లాడుతూ గతంలో అనేక సమస్యల పైన అసోసియేషన్ ఐకమత్యంతో పోరాటం చేసిందని అన్నారు. మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ ల విషయంలో రాష్ట్రంలోని ఇతర జిల్లాల అసోసియేషన్ లతో కలిసి పనిచేద్దామని అన్నారు. యూనియన్ పాత భవనం అమ్మిన తరువాత కొత్త భవనం కోసం సంవత్సరం పాటు వెదికిన తరువాత నూతన భవనం కొనుగోలు చేసినట్లు చెప్పారు. నూతన భవనం కొనుగోలు మరియు మరమ్మత్తులకు అసోసియేషన్ సభ్యులు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయం చేశారని వారందరికి ధన్యవాదములు తెలిపారు. నూతన భవనం కొనుగోలు సందర్భంగా తమకు సహకరించిన సిఎం ఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుతం వ్యాపార రంగంలో నూతన ప్యాషన్లకు అనుగుణంగా కొత్త స్టాక్ తీసుకుని వచ్చి, తక్కువ లాభాలతో అమ్మే దుకాణాలను ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పోటి ప్రపంచంలో కస్టమర్ లతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లాత్ మర్చంట్ అసోసియేషన్ సూర్యాపేట అధ్యక్షులు గా గండూరి కృపాకర్, ఉపాధ్యక్షులుగా గుంటి మధుసూధన్, సాగిరాజు మధుసూదన్, సయ్యద్ షఫి, ప్రధాన కార్యదర్శి శింగిరికొండ ప్రదీప్ కుమార్, ప్రధాన సలహాదారులు గండూరి శంకర్, శింగిరికొండ రవీందర్, మొరిశెట్టి కోటేశ్వరరావు, ఈగ వెంకటేశ్వర్లు, కర్నాటి సురేందర్, కోశాధికారి అనంతుల రాజేశ్వర్, సహాయ కార్యదర్శి బొమ్మగాని సైదులు, సంయుక్త కార్యదర్శి తేలుకుంట్ల చంద్రశేఖర్, దాసరి రమేష్, పిఆర్ వొ పాపని యాదగిరి, కార్యవర్గ సభ్యులు మొరిశెట్టి సత్యనారాయణ, కందిబండ శ్రీను, శ్రీరంగం శ్రీనివాసు, మహేందర్ కర్ ప్రకాష్, కాట్కర్ సత్యనారాయణ, పెండెం రామమూర్తి, ఈగ దివాకర్, ఈగ శ్రీనివాస్, వజినేపల్లి రామారావు, యలగందుల గౌతమ్, గోలి వెంకటేష్, ఉప్పల నరసింహారావు, అబ్దుల్ జహీర్, మహమ్మద్ జానిపాషా, ఎలగందుల శ్రీనివాస్, బాల్నె క్రాంతి కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం అసోసియేషన్ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# బిఎన్ బేబీ స్టూడియో ప్రారంభించిన

ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిరాపర్తి శ్రీనివాస్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి16) సూర్యాపేట:



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిఎన్ బేబీ స్టూడియోను ను ఆదివారం ఫోటో గ్రాఫర్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన నూతన నూతన టెక్నాలజీకి అనుకూలంగా బేబీ ఇండోర్ స్టూడియో నుఏర్పాటు చేయడం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో అభినందనీయమని అన్నారు.మహానగరం లాంటి దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఫోటోగ్రాఫర్లకు కావలసిన విధంగా స్టూడియోను ఏర్పాటు చేసినందుకు బిఎన్ స్టూడియో యజమాని బెల్లం నరసింహా ని అభినందించారు ఈ స్టూడియోలో ఎన్నో వెరైటీ థీమ్స్ తో ఆహ్లాదకరంగా ఫోటోగ్రాఫర్లకు అందుబాటు అందుబాటు ధరలో ఏర్పాటు చేసినందుకు ఈ నూతన టెక్నాలజీని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్, కస్టమర్స్ అందరూ కూడా వినియోగించుకోవాలని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షులు నేతాజీ గౌడ్ , రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు నిర్మల , సీనియర్ ఫోటోగ్రాఫర్ విజయ్ కుమార్, కట్టా శ్రీనివాస్ , రవి, నారాయణ గౌడ్ వీరేందర్ , తదిరులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఉచిత కార్పొరేట్ వైద్య సేవలు.. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో ఆదివారం జె.ఎస్.ఆర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో సుమన్ గ్యాస్ట్రో లివర్ అండ్ కిడ్నీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కరీంనగర్ వైద్య బృందం డాక్టర్ లు రాజేందర్ రెడ్డి ,దివ్య రెడ్డి, సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు పట్టణంలో నివసించే వారికి వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ఉచిత మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలో ఉన్న ప్రజల వివిధ రకాల వ్యాధులను గుర్తించి ఉచితంగా చికిత్సలు నిర్వహించడంతో పాటు మందులు అందించడం గొప్ప సంకల్పం అన్నారు. గ్రామాలలో నివసించే వారు తమ శరీరంలో ఉన్న రుగ్మతలను గుర్తుపట్టారని తీరా సమయానికి ఆస్పత్రిలోకి వెళితే లక్షలలో ఫీజులు చెల్లించాల్సి వస్తుందని ముందుగానే ఇలాంటి శిబిరాల ద్వారా తమ రుగ్మతలను తెలుసుకొని జాగ్రత్తలు పడడం మంచి పరిణామం అన్నారు. వివిధ సందర్భాలలో ప్రజలకు వచ్చే వ్యాధులను గుర్తించకుండా కార్పొరేట్ వైద్యశాలలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని ముందుగానే ఇలాంటి క్యాంపుల ద్వారా తమ రుగ్మతలను తెలుసుకొని చికిత్సలు పొందాలని సూచించారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవలను ప్రజలకు అందించే విధంగా అన్ని రకాల వైద్యులను తీసుకొని వచ్చి త్వరలోనే సుల్తానాబాద్ లో ఐల రమేష్ ఆధ్వర్యంలో మెగా క్యాంపు నిర్వహించేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు ని ఆసుపత్రి వర్గాలు ఘనంగా సన్మానించారు. ఈ శిభిరంలో దాదాపు 500 మందికి, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రేవంత్, షుగర్, బీపీ, పరీక్షలు చేపట్టి రోగ నిర్ధారణ చేసి రిపోర్టును అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్యగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాశ్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, జెఎస్ఆర్ ఆస్పత్రి వర్గాలు మహేందర్ రెడ్డి, రమణా రెడ్డి, కుమార్, వేని శెట్టి రాము, రమాకాంత్, మేరీ, స్వప్న, మానస మరియు కాంగ్రెస్ పార్టీ, నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గూడెం మల్లన్న జాతరలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి, జిన్నారం మండల్ మార్చ్ 16,

జిన్నారం మండలం పెద్దమ్మ గూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణం మరియు జాతర ఉత్సవాల్లో బిఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా, భక్తుల మధ్య మమేకమై, మల్లన్న స్వామి ఆశీర్వాదాలు అందరికీ కలగాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో స్థానిక గ్రామస్తులు, భక్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకను అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపారు. మాణిక్ యాదవ్ మాట్లాడుతూ, ఇలాంటి ఉత్సవాలు సాంస్కృతిక పరిరక్షణకు, గ్రామ సమాజంలో ఐక్యతకు సహాయపడతాయని పేర్కొన్నారు. , గ్రామస్తులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకుడు వెంకటేశం గౌడ్, మహేష్ యాదవ్, మల్లేష్ ముదిరాజ్, బాలు యాదవ్, ఆనంద్ కుమార్, చాకలి మహేష్, వెంకటేష్ యాదవ్, ఇతర పెద్దమ్మ గూడెం గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# బడ్జెట్లో బీడీ కార్మికులకు 4016,రూ,ల జీవన భృతి కై తగిన బడ్జెట్ కేటాయించాలి.

- తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బివిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు కామారెడ్డి ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్.



ఈ నెల. 19,న రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే బడ్జెట్లో బీడీ కార్మికులకు 4016,రూ,ల జీవన భృతి కై తగిన బడ్జెట్ కేటాయించాలని తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బివిఎల్ టీయూ, రాష్ట్ర అధ్యక్షులు, యస్, సిద్దిరాములు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రములోని బీడీ పరిశ్రమ లో పనిచేయు బీడీ కార్మికులకు,ప్యాకర్లకు,బట్టి చటన్, తదితరులకు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఈ నెల 19,న జరిగే అసెంబ్లీ సమావేశంలో తగినంత బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత బిఆర్ యస్ ప్రభుత్వం బీడీ కార్మికులకు విధించిన 2014, సం, కటాఫ్ తేదీని తొలగించి,ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ,ల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రములోని బీడీ కార్మికుల ఓట్లు తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడిచిన బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ నేటికి అమలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు చేయాలని గత అనేక నెలలనుండి, తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం బివిఎల్ టీయూ, ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కు స్థనిక ఎయం ఎల్ ఎ, మొద్దు నిద్ర లో ఉన్నారన్నారు, బీడీ కార్మికులు ఓట్లు తో అధికారి కలంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, బిజెపి యం,ఎల్ ఎ, అసెంబ్లీ లో బీడీ కార్మికుల జీవన భృతి విషయంలో మాట్లాడ కా పోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికే కైన ప్రభుత్వం మొద్దు నిద్ర విడనాడి, బీడీ పరిశ్రమ లో పని చేయు కార్మికులందరికి,ఎలాంటి షరతులు లేకుండా 4016,రూ, ల జీవన భృతి ఇవ్వాలని,2014,సంవత్సరం కటాఫ్ తేదీని తొలగించి, పరిశ్రమ లో పనిచేయు అందరికీ జీవన భృతి ఇవ్వాలని లేనిచో రానున్న స్థనిక ఎన్నికలలో వీరికి తగిన బుద్ధి చెప్పాలని కార్మికుల కు పిలుపు నిచ్చారు. బీడీ కార్మికులకు నేలకు 26,రోజు లు పని ల చేతి నిండా పని లేదు, నేలలో 10,రోజులు కూడా పని ఉండడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం బీడీ పరిశ్రమ పై లేనిపోని ఆంక్షలు విధించిందని, దినదినంతగా బీడీ కార్మికులకు ఉన్న ఉపాది లేక వారి కుటుంబాలు అర్ధ ఆకలి తో జీవిస్తున్నారన్నారు. అందుకని బీడీ కార్మికుల పోరాటం తీవ్రం కాకముందే అందరికీ 4016,రూ,జీవన భృతి అమలు చేయాలని డిమాండ్ చేశారు. మార్చు 19, న జరిగే బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో బీడీ కార్మికులకు ఎలాంటి షరతు లేకుండా 4016,రూ,ల జీవన భృతి కై తగిన బడ్జెట్ కెటాయించాలి,బీడీ కార్మికులకు 2014,పిబ్రవరి కటాఫ్ తేదీని తొలగించి, ఎలాంటి షరతులు లేకుండా ప్రతి ఒక్కరికీ 4016,రూ,ల,జీవన భృతి ఇవ్వాలని, హేతిని గ్రామంలో మండలం లో యం,ఎల్,ఎ,ను అధికార పార్టీ నాయకులను తిరుగానివ్వం అని,యం ఎల్,ఎ,ల ఇంటి ని ముఖ్య మంత్రి ప్రగతి భవనం ముట్టడి చేయడానికి కై బీడీ కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు.

# సిపిఐ ఎమ్మెల్సీగా ఎన్నికైన నెలికంటి సత్యంకి శుభాకాంక్షలు

పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు
ప్రజా గొంతుక/శంషాబాద్



సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో నిన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, శంషాబాద్ మండల కార్యదర్శి నర్సింహ సిపిఐ ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నెలికంటి సత్యంని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.గత శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీతో సిపిఐకి కుదిరిన ఒప్పందం మేరకు శాసనసభ్యుల కోటాలో సిపిఐ పార్టీకి ఒక ఎమ్మెల్సీ పదవి కేటాయించడం జరిగింది. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా సిపిఐ కార్యదర్శి నెలికంటి సత్యంని రాష్ట్ర పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టడం జరిగింది. పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గర్వకారణంగా పేర్కొనబడింది.ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ, "ప్రజా పోరాటాలకు మద్దతు ఇవ్వడంతో పాటు శంషాబాద్ మండల పార్టీ అభివృద్ధికి నెలికంటి సత్యం గారు పూర్తి సహకారం అందించాలి" అని కోరుకున్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి.

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 16( ప్రజా గొంతుక):





ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా గద్వాల్ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఆలూరు బిలకంటి. రాముఆధ్వర్యంలో ఘనంగా శు భాకాంక్షలు తెలియచేశారు. జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ దగ్గర గల పొట్టి శ్రీరాములు విగ్రహంకు గద్వాల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఆలూరు బిలకంటి రాము, ప్రధాన కార్యదర్శినరహరి,శ్రీనివాసులుతాజా మాజీ కౌన్సిలర్, కోశాధికారి పత్తి రత్నాకర్, యువజన సంఘం అధ్యక్షుడు బాణాలవెంకటరమణ జిల్లా ఏవి ఓ పి ఎ అధ్యక్షులు మరిడిశ్రీకాంత్, మాజీ అధ్యక్షులు %c% ప్రస్తుత గౌరవ అధ్యక్షులు నందిమల్లసురేష్, మాజీ అధ్యక్షులు ఆకుతోట్ల బాలస్వామి, నందిమల్ల అశోక్, జమ్మిచేడి బలరాం(బి బి ఆర్), వజ్రాల రాజేష్,మధుసూదన్, పచ్చి పులుసురత్నాకర్, జగదీష్, వై.అశోక్,బిలగంటివినోద్,భీమ.హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు బాణాలసునీల్,బి.మల్లికార్జునయ్య,అల్లంపల్లివెంకటేశ్వర్లు,రమేష్,ఇల్లూరి ,వేణు,,ఆళ్లగడ్డసుధాకర్,మేతుకు నగేష్,నరసింహయ్య, కొండా రాఘవేంద్ర తిరుమలేష్, బోయిలగూడెం ప్రకాష్, రంజిత్ లు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో. బి ఆర్ ఎస్. ఎమ్మెల్యే. జగదీష్ రెడ్డి. దిష్టి బొమ్మ దగ్ధం.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.



మాజీ మంత్రివర్యులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ ఆదేశాల మేరకు కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రంలో అసెంబ్లీలో దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీ జగదీశ్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అలాగే ఆయనకు మద్దతు తెలుపుతున్న టీఆర్ఎస్ ఎమ్మెల్యే టీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కేటీఆర్ ను శాసనసభ్యత్వాన్ని రద్దుచేసి చట్ట పరంగా వారిపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తు కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర ధర్నా చేయడం జరిగినది అనంతరం వారి ఇరువురు దిష్టిబొమ్మలను దగ్ధం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస శ్రీనివాస్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగుల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్ బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్ మాజీ కౌన్సిలర్లు షేరు అంజద్ ప్రసాద్ రవి పంపర్ శ్రీనివాస్ కల్ల గణేష్ నర్సింలు మహేష్ నాయకులు సబ్బని శంకర్ లెక్కల తిని గంగాధర్ కిరణ్ రఫీక్ సిద్దిక్ మధు అంతంపల్లి సుధాకర్ రెడ్డి దోమకొండ శ్రీనివాస్ కళ్లెం సత్యం జగన్ సద్దాం నర్సా గౌడ్ ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.



# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

ప్రజా గొంతుక మార్చి 16 అశ్వారావుపేట నియోజకవర్గ ప్రతినిధి

దమ్మపేట మండలంలో అశ్వారావుపేట నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు.దమ్మపేట మండలంలో జరుగుతున్న పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు.ముందుగా అంకంపాలెం గ్రామం లో కారం పొట్టి సోదరుడు కారం పోతప్ప కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్నారు,మందలపల్లి గ్రామం లో వడ్లమాని శ్రీనివాస్ రెడ్డి కుమారుడి వివాహం అదే గ్రామానికి చెందిన మూల సుబ్బారెడ్డి కుమార్తెతో ఆదివారం రాత్రి జరగనుండగా ఒకటి కాబోతున్న దంపతులను ఆశీర్వదించారు.అనంతరం దమ్మపేటలో దారా నాగేశ్వరరావు సోదరుడు దారా రుద్రారావు కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నియోజకవర్గ నాయకులు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఈగా దయాకర్ గుప్తా కు వాసవి వైభవ పుత్ర అవార్డు

ప్రజా గొంతుక న్యూస్,(మార్చి16) సూర్యాపేట:

సికింద్రాబాద్ లోని హరి హర కళా మందిర్ లో సూర్యాపేట పట్టణానికి చెందిన ఆధ్యాత్మిక, సామాజిక సేవా కర్త ఈగా దయాకర్ గుప్తా వాసవి వైభవ పుత్ర అవార్డు ను ఆదివారం అందుకున్నట్లు తెలిపారు.. సర్ సి వి రామన్ అకాడమీ, రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం వారి ఆధ్వర్యంలో పలు రంగాలలో సేవలు అందించిన 2 తెలుగు రాష్ట్రాల లోని సుమారు 150 మందికి బ్రహ్మ శ్రీ డా. శ్రీ కృష్ణ చాముండేశ్వర మహర్షి , సినీ నటులు కోట శంకర్ రావు ల చే అవార్డ్స్ అందుకున్నట్లు తెలిపారు. ఈగ దయాకర్ గుప్తా శ్రీ వాసవి మాత సేవా సమితి ద్వారా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం తోపాటు సదాచార్ ట్రస్ట్ ద్వారా ఎంతోమంది నిరుపేద వధువులకు దాతల సహాయం తో పుస్తె మట్టెలు అందించారు. అవార్డు తో పాటు ఉగాది మహోత్సవ స్వర్ణ కంకణం, మెమెంటో, నంది విగ్రహం, గోల్డ్ మెడల్, శాలువా తో సత్కరించారు.ఈ అవార్డు విశ్వమాత వాసవి మాత పేరుతో అందుకోవడం ఎంతో సంతోషం గా ఉందని, అవార్డు వల్ల సమాజానికి ఇంకా సేవ చేసే భాధ్యత పెరిగిందని తెలుపుతూ సర్ సి వి రామన్ అకాడమీ నిర్వాహకులు ఎం వెంకటేశ్వర్ రావు కు ధన్యవాదములు తెలిపారు.



# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

సిద్ధార్థ హైస్కూల్ లో ఘనంగా ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్
ప్రజా గొంతుక న్యూస్,(మార్చి16) సూర్యాపేట:






విద్యార్థులు తాము అనుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దని సిద్ధార్థ హైస్కూల్ కరస్పాండెంట్ మద్ది హనుమంతరావు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు పలుకుతూ ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.తమ పాఠశాలలో నైతిక విలువలతో కూడిన విద్యాబోధన జరుగుతుందన్నారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేలా ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు.పరీక్షల అంటే భయాన్ని వీడనాడాలని,రానున్న పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శోభ, సుష్మ, ఉమా, వేణు, శశి కుమార్, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సమస్యకి ఆత్మహత్య పరిష్కారం కాదు- అమీర్అలీ ఫౌండేషన్

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:16



ప్రేమ విఫలం కుటుంబ తగాదాలు చదువు ఒత్తిడి ఒంటరితనం ఆర్థిక ఇబ్బందులు ఇలా ఒక్కో కారణం తో భగవంతుడు మనకు ఇచ్చిన ఆయుష్షు కంటే ముందే అర్ధాయుష్యులుగా ఈ లోకం విడిచి వేళ్తున్నారు కొందరు ఒక్క క్షణం ఆలోచించండి మీ సమస్యని ఎలా పరిష్కరించాలని మీ తల్లి తండ్రి తో మిత్రులతో చర్చించండి ప్రతి సమస్యకి ఒక పరిష్కారం ఖచ్చితంగా ఉంటుంది చనిపోయేందుకూ చూపే ధైర్యం లో ఒక పదిశాతం బతికేందుకు చూపించండి అనారోగ్యంతో బాధపడుతున్న నిస్సహాయులని పలకరించి చూడండి మీ ఆరోగ్యం విలువ తెలుస్తుంది అవయవాలు కోల్పోయి పూర్తిగా మంచానికే పరిమితమైన వ్యక్తులని కలవండి మీ అవయవాలు ఎంత విలువైనవి అర్థం అవుతుంది ఇంటి పెద్ద దిక్కుని కొల్పోయి కనీసం పిల్లలకి కడుపునిండా అన్నం పెట్టలేని వారికి సహాయం చెయ్యండి రేపు మీరు చనిపోయాకమీ పిల్లల భవిష్యత్తు ఏంటో తెలుస్తూంది జననం మరణం మనషికి భగవంతుడు ఇచ్చిన గొప్పవరం మీ తొందరపాటు నిర్ణయాలతో మీ జీవితం మిమ్మల్ని నమ్ముకున్న వాళ్ళ జీవితం నాశనం చేసే ఆలోచన నుండి బయటపడి మొండి ధైర్యం తెగువ తోమీరు ఇంకొకరికి స్ఫూర్తినిచ్చేలా దర్జాగా బతకండి వీలుంటే అమ్మ నాన్న ప్రేమ దొరకని అనాధ పిల్లలకి అండగా ఉండాలి పిల్లలు వద్దనుకున్నా తల్లిదండ్రులకి మీర ఉన్నారనేభరోసా ఇవ్వండి గత కొంత కాలంగా సోషల్ మీడియా పత్రికల్లో వచ్చిన వార్తలు చూస్తే నేటి సమాజం లో టి వి రిమోట్ ఇవ్వలేదు అని ఆత్మహత్య నచ్చిన అమ్మాయి నో చేబితే ఆత్మహత్య అభం శుభం తెలియని చిన్నారులని చంపి తల్లి తండ్రి ఆత్మహత్య చేసుకోవడంచూస్తే చాల బాధగా ఉంటుంది మనిషి తన సహనం కొల్పోకూడదు చావడం లో చూపే తెగువ బతకడం లో చూపించండి ప్రతి సమస్యకి ఆత్మహత్య పరిష్కారం కాదుఒక్క క్షణం ఆలోచించండి

# అనుమాన స్పదంగా మహిళ ఆత్మహత్య..!

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



భర్త చిత్ర హింసలు పెట్టి హత్య చేశాడంటూ మృతురాలి తల్లిదండ్రుల ఆరోపణ..బోనకల్లు మండలం ఆళ్లపాడు లో జరిగిన సంఘటన..మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం చేయించిన అధికారులు కట్టుకున్న భర్త కాల యముడు అయ్యాడా అంటే అవుననే చెబుతున్నారు మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు. బోనకల్లు మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన షేక్ జానీ బేగం (జరీనా) అనే వివాహిత మహిళ నిన్న మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా ఈరోజు వెలుగు చూసింది. అయితే ఆత్మహత్య చేసుకున్న తర్వాత భర్త మృతురాలి తల్లిదండ్రులకు ఆలస్యంగా సమాచారం అందించారు.ఈ లోగానే మృతదేహాన్ని హుటాహుటిన పోలీసుల సమక్షంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు మృతురాలు బంధువులు పేర్కొన్నారు. మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం రూములో చనిపోయి శవాల పడి ఉన్న కూతురిని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ శవాన్ని బంధువులతో పాటు చూశారు. అయితే మృతురాలి మృతదేహంపై ఇనపరాడుతో కొట్టినట్లుగా దెబ్బలు ఉన్నాయని, కమిలిపోయిన గాయాలు ఉన్నాయంటూ మృతురాలు తల్లిదండ్రులు బంధువులు ఆరోపించి అక్కడే ఉన్న బోనకల్ ఎస్సై మధుకి ఫిర్యాదు చేశారు. మృతురాలు స్వగ్రామం ఖమ్మం వద్ద అగ్రహారం. కాగా మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు అయితే గత కొంతకాలంగా భర్త మస్తాన్ నా బిడ్డను చిత్ర హింసలు పెట్టి కొడుతున్నాడని పలుమార్లు మాకు ఫిర్యాదు చేసినట్లు తల్లిదండ్రులు ఎస్ కే పాషా రజియా సుల్తానా బేగం పేర్కొన్నారు. అయితే వీరి మధ్య కుటుంబ కలహాలకు అక్రమ సంబంధమే కారణమని మా అల్లుడు మస్తాన్ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని నా బిడ్డను తన తల్లి, అతను తమ్ముడు, తమ్ముడి భార్య కలిసి కొట్టి చంపారని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాగా ఇప్పటికే భర్త మస్తాన్ ను పై కేసు నమోదు చేసి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే నా బిడ్డను చంపిన మస్తాన్ అతని తల్లి తమ్ముడు, తమ్ముడు భార్యపై కూడా కేసు నమోదు చేయాలని మృతురాలి తల్లిదండ్రులు బంధువులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని మృతురాలి తల్లిదండ్రులు కోరుతున్నారు.

# స్పీకర్ ను అవమానించిన కేటీఆర్ గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మలు దహనం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



టిపిసిసి పిలుపుమేరకు దళిత స్పీకర్ అయిన గడ్డం ప్రసాద్ కుమార్ ను దొర అహంకారంతో అలుచితంగా అవమానపరిచిన మాజీ మంత్రులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి మరియు కేటీఆర్ దిష్టిబొమ్మను చౌటుప్పల బ్లాక్,మండల మరియు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చినటువంటి మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి మరియు చౌటుప్పల మున్సిపాలిటీ మాజీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ గతంలో దళితులను అనేక రకాలుగా మభ్యపెట్టి దళితులను ముఖ్యమంత్రి చేస్తానని, మూడెకరాల భూమి ఇస్తానని గద్దెనెక్కి పది ఏండ్లుగా రాజబోగాలు అనుభవించి నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అసెంబ్లీలో సభాధ్యక్షులు గా (స్పీకర్ )చూడలేక అహంకార రీతి ప్రవర్తిస్తున్నారు.ఇప్పుడు తెలంగాణ సమాజం గమనిస్తుందని మళ్లీ తెలంగాణ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని తెలియజేశారు. అదేవిధంగా జగదీష్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల ఇంద్రసేనారెడ్డి బోయ దేవేందర్ సుర్వి నరసింహా గౌడ్ ఉబ్బువెంకటయ్య బొంగు జంగయ్యగౌడ్ బొబ్బిళ్ళ మురళి మొగుదాల రమేష్ గౌడ్ ఢిల్లీ చంద్రకళ రెడ్డి బోడిగే బాలకృష్ణ కొరగొని లింగస్వామి ఊదరి నరసింహ ఆవుల యేసు బండమీది వెంకటేష్ ఎర్రగోని లింగస్వామి రావుల స్వామి వీరమల్ల సత్తయ్య ఉడుగు శ్రీనివాస్ తోరుపునూరు శ్రీకాంత్ చెరుకు లింగస్వామి చంచల శ్రీను పబ్బు శ్రీకాంత్ పాక చిరంజీవి ముప్పా జంగారెడ్డి సుధా అందాలు మాదాని గోపాల్ వర్కాల రవి బాతరాజు యాదయ్య దొనకొండ కృష్ణ గుర్రం వెంకటేశం బి ఎల్లయ్య కేతరాజు లింగస్వామి ఊదరి సురేష్ దిలీప్ ఆవుల రాజు మొగుదాల వెంకట్ దొనకొండ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంతక్రియలకు ఆర్థిక సాయం

ఆర్బిఎల్ సీఈఓ బియ్యని శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింలు గౌడ్
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలో ఇప్పాయిపల్లి గ్రామానికి చెందిన మెరుగు బచ్చన్న అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.తన అనుచరులతో 5000/- రూపాయలు బియ్యని శ్రీనివాస్ రెడ్డి అంతక్రియలకు ఆర్థిక సాయం చేయడం జరిగింది అదే విధముగా స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహులు గౌడ్ 3000/- రూపాయలను అంత క్రియలకు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రినేత్ర డైరీ ఫామ్ ప్రారంభోత్సవం...

కామారెడ్డి /దోమకొండ. ప్రతినిధి. కరుణాకర్.



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలో శ్రీ చాముండేశ్వరి ఆలయం ఎదురుగా త్రినేత్ర డైరీ ఫామ్ ప్రారంభోత్సవంచేశారు. ఈ ఇట్టి ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ పాల్వంచ మండల అధ్యక్షులు గౌడ సంఘం అధ్యక్షులు పల్లె రమేష్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. డైరీ ఫాం నిర్వాహకులు ఆశ%శీ% దీప క్ గౌడ్ మాట్లాడుతూ స్వచ్ఛతను ఆదరించుదాం..ప్రకృతిని కాపాడుదాం... మన ఇంటి బర్రెపాలు,ఆవు పాలు స్వచ్ఛముగా ఎటువంటి కల్తి లేని బర్రె పాలు స్వచ్ఛమైన పాలు పెరుగు మజ్జిగ లస్సి ఆర్డర్ పై నెయ్యి పన్నీర్ లాంటి పాలపదార్థాలు లభించు అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సమేతంగా పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా దోమకొండ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్, పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, మాజీ ఎంపీటీసీ నల్ల పు శ్రీనివాస్ పల్లె రామస్వామి గౌడ్,ఆడపు శంకర్ రెడ్డి,నర్సారెడ్డి,పూల బోయిన రమేష్,అబ్రబోయిన రాజయ్య, ఐరన్ నర్సయ్య, డైరెక్టర్ గోపాల్ రెడ్డి, సత్యం రెడ్డి శ్రీకాంత్ గౌడ్, ఎల్లా గౌడ్, బైండ్ల రామస్వామి, గోపాల్ రెడ్డి, చాకలి గంగయ్య, ఎంఎస్, శ్రీనివాస్ పలువురు నాయకులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పెంబర్తి విశ్వకర్మ పరపతి సంఘం నూతన అధ్యక్షుడుగా రుద్రోజు శ్రీనివాసా చారి ఎన్నిక



ప్రజాగొంతుకన్యూస్/జనగామ రూరల్:పెంబర్తి విశ్వకర్మ పరపతి సంఘం మాజీ అధ్యక్షులు కాలూరి మల్లికార్జున చారీ అధ్యక్షతన పరపతి సంఘం 30వ వార్షికోత్సవం సందర్భంగా,నూతన కార్యవర్గ వర్గంను ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షులుగా రుద్రోజు శ్రీనివాసా చారి,కార్యదర్శిగా మల్యాల జనార్ధన చారీ కి సభ్యులు స్వాగత శు భాకాంక్షలు తెలిజేస్తూ,ఇక ముందు పరపతి సంఘం ను మరింత ప్రగతి పథంలో నడిపిస్తారని ఎన్నికైన వారు వాగ్దానం చేశారు.మాజీ కార్యదర్శి కీర్తి శేషులు రాగిబాలచారి గారికి మౌనం పాటించి,అంజలి ఘటించారు.మాజీ అధ్యక్షులు కాలూరీ మల్లికార్జున చారీ కి వారు చేసిన అపారమైన సేవలను గుర్తించి శాలువాతో ఘనంగా సన్మానించారుకార్యక్రమంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# వరుస విజయాలతో దూసుకుపోతున్న పెండెం బ్రదర్స్ టీమ్



ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామం లో జరుగుతున్న సీసన్ 4 ఇటిక్యాల ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ లో భాగంగా బిట్ల బ్లాస్టర్స్ తో జరిగిన మ్యాచ్ లో పెండెం బ్రదర్స్ బిట్ల బ్రదర్స్ టీం పైన 3 పరుగుల తేడాతో విజయం సాధించారు, జట్టు కెప్టెన్ పెండెం చంద్రశేఖర్ ఇది సమిష్టి జట్టు విజయమని తెలిపారు.

# మొక్కల విత్తనాలను సేకరిస్తున్న విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 16 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




(కొత్తగూడెం) మొక్కలను పెంచుతూ పర్యావరణాన్ని కాపాడ వలెననే చక్కని సంకల్పంతో మరియు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచనల ప్రకారం కొత్తగూడెం మున్సిపాలిటీ రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పర్యావరణ ప్రియులైన విద్యార్థినీలు ఆయా వృక్షాల విత్తనాలను సేకరిస్తున్నారు. వచ్చే జూన్ లో విత్తనాలను నాటడం, అడవి ప్రాంతంలో జల్లడం వంటి కార్యక్రమాన్ని పాఠశాల హెచ్ఎం మరియు ఎంఈఓ ప్రభుదయాల్ రూపొందించారు. విరివిగా చెట్లను నాటడం అన్నింటికీ శ్రేయస్కరమని అదే దిశలో కృషి చేస్తున్నట్లు తెలిపారు. గత జులై మాసంలో పాఠశాల ఆవరణలో నాటిన 120 మొక్కల సంరక్షణకై సకల చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంకుడు గుంతను తవ్వి నీటి సంరక్షణ విధానాలను అవలంబిస్తున్నట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో నీటిని వృధా చేయకూడదన్నారు. విద్యతోపాటు సామాజిక ఉపయోగ కార్యక్రమాలను గూర్చి విద్యార్థులకు వివరిస్తూ, ఆయా సమాజ ఉపయోగ కార్యక్రమాలను నిర్వహించే కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయండి ఎస్ టి యు టి ఎస్,

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 16( ప్రజా గొంతుక):




గద్వాలజిల్లాశాఖరాష్ట్రోఉ పాధ్యాయ సంఘం ప్రథమ కార్యవర్గ సమావేశం గద్వాల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు యం.డి. యూనుస్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యం.డి. యూనుస్ పాష మాట్లాడుతూ... ఉపాధ్యాయులకు సంబంధించిన జిపిఎఫ్, మెడికల్ బిల్లులు, సరెండర్ లీవులు వంటి పెండింగ్ బిల్లులను, పెండింగ్ డి ఎ లను, సత్వరమే మంజూరు చేయాలని,పి.ఆర్ సి. నివేదికను వెంటనే తెప్పించుకొనిఉద్యోగ,ఉపాధ్యాయులకు పి ఆర్ సి ని మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన ఉపాధ్యాయులకు ఆర్థికంగా ఇబ్బందులు ఉంటాయని కనుక ప్రభుత్వం ఉపశమన చర్యలు చేపట్టాలని కోరారు.పాఠశాలలలోమౌలికవసతులనుమెరుగుపరచాలని, ప్రతి సంవత్సరం కూడా ప్రమోషన్లు ఇచ్చి ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.జిల్లా ప్రధాన కార్యదర్శి జి. పులిపాటి లక్ష్మణ్ మాట్లాడుతూ... బడ్జెట్లో విద్యారంగానికి నిధులు పెంచాలని, 12 లక్షల వరకు ఉన్న ఐటీ స్లాబ్ లను రద్దు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసిఓపిఎస్నుపునరుద్ధరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా జోగులాంబ గద్వాల జిల్లా శాఖ అధ్యక్షులు యం.డి యూనుస్ పాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యదర్శి చెన్నకేశవులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కన్వీనర్ గౌరీ శంకర్, జిల్లా బాధ్యులు కృష్ణయ్య, కిషోర్ చంద్ర, విజయభాస్కర్, శ్రీహరి, శంకర్ నాయక్, వెంకటేశ్వర్లు, రవికుమార్, జగదీశ్వర ఆచారి, గద్వాల మండల అధ్యక్షులు భీమన్న, ప్రధాన కార్యదర్శి సురేందర్ రావు, గద్వాల పట్టణ అధ్యక్షులు మహమూద్ గద్వాల పట్టణ ప్రధాన కార్యదర్శి అనిరుద్, మల్దకల్ మండల అధ్యక్ష కార్యదర్శులు కిషోర్, జగదీష్ ధరూరు మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, రియాజ్ గట్టు మండల అధ్యక్ష కార్యదర్శులు రాజన్న, నర్సింలు కేటి దొడ్డి మండల అధ్యక్షుడు కార్యదర్శులు వీరేష్, నర్సింలు ఇటిక్యాల మండల అధ్యక్షులు బీసన్న, ఎర్రవెల్లి మండల ప్రధాన కార్యదర్శి రామస్వామి, ఐజ మండల అధ్యక్షుడు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# పోచమ్మతల్లిబోనాలకార్యక్రమంలో ఏగోలపు సదయ్య గౌడ్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:





కాల్వ శ్రీరాంపూర్ మండలం కునారం గ్రామంలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుకా ఎల్లమ్మ తల్లి పట్నాల మహోత్సవం సందర్భంగా ఆదివారం పోచమ్మ తల్లి బోనాల కార్యక్రమంలో పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకొని అమ్మవార్లకు ప్రత్యేక పూజ నిర్వహించి, అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్న బీజేపీ రాష్ట్ర యువ నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, పోచమ్మ తల్లి దీవెనలతో నియోజకవర్గంలోని ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో,సుఖ సంతోషాలతో,పాడి పంటలతో సువిశాలంగా ఉండాలని కోరారు.ఇట్టి గౌడ సంఘం అధ్యక్షులు ఇల్లందుల రాములు, సుద్దాల శ్రీనివాస్, ఇల్లందుల మల్లేశం, బందారపు మల్లయ్య, నారగొని లక్ష్మణ్ మరియు బీజేపీ నాయకులు కోడూరి పెద్ద శ్రీనివాస్, నారగొని శ్రీనివాస్, కోడూరి ఆంజనేయులు, బుర్ర ఐలయ్య, కోడూరి బాపు,ఇల్లందుల మల్లేష్, కోడూరి పెద్ద శంకర్, సుద్దాల శ్రీనివాస్, ఇల్లందుల అశోక్ మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఎస్సిలల్లో ఏబిసిడి వర్గీకరణ పూర్తయ్యే వరకు గ్రూప్స్ ఫలితాలు నిలిపివేయాలని కోరుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేపట్టాడం జరిగింది. అలాగే ఎస్సి వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు గ్రూప్స్ మరియు అన్ని పోటీ పరీక్షల ఫలితాలను, ఉద్యోగ నియామకాలను నిలుపుదల చేయాలని దీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ చౌటుప్పల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బొడ్డు శ్రావణ్ మాదిగ ఉపాధ్యక్షులు చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ పాలకూర్ల ఐలయ్య కంచర్ల జంగయ్య కట్టెల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్,జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మల దహనం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్,జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొన్న అసెంబ్లీలో దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ మాజీ మంత్రులు జగదీష్ రెడ్డి,కేటీఆర్ చేసిన వాక్యాలను ఖండిస్తూ మండల కేంద్రంలోనీ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో నిరసన చేపట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మొగులయ్య,పాంబండ దేవాలయ చైర్మన్ మహిపాల్ రెడ్డి,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,, మాజీ ఎంపీటీసీ ఆనందం,జిల్లా నాయకులు రవీందర్ నాయక్,తమ్మలి రాంచంద్రయ్య,మాజీ వార్డు మెంబర్ మోత్కూర్ వెంకటేష్,మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గోపాల్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం 7వవార్షికోత్సవం...

## పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 16 (ప్రజాగొంతుక) :

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని డైమండ్ హైట్స్ లో గల హనుమాన్ జంక్షన్ లో ప్రతిష్టించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయం 7వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాల్గొని స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, వంశీ, గంగాధర్, సుందరచారి,పీఎల్ ఆర్ రావు , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ మాసంనియయమాలతో కూడుకున్న జీవవిధానంలి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లి

## మస్జిద్ ఏ ఖుబాలో ఘనంగా ఇఫ్తార్ విందులి పెద్ద ఎత్తున హాజరైన మైనార్టీ సోదరులులి

ప్రజా గొంతుక/షాద్ నగర్





రంజాన్ మాసం ప్రారంభమైన నాటి నుండి ముగిసేవరకూ ముస్లింలు పగలు నిష్టగా 'రోజా' ఉపవాస దీక్షలను పాటిస్తారనీ, కేవలం ఆహార పానీయాలను మానివేయడం మాత్రమే 'రోజా' కాదని, అనేక నిష్ట నియమాలతో కూడుకున్న జీవన విధానం ఇదని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.షాద్ నగర్ పట్టణంలోని మిలీనియం టౌన్షిప్ వద్దగల మస్జిద్ ఏ ఖుబాలో మైనార్టీ సోదరులు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శంకర్ తదితర నాయకులను అతిథులుగా ఆహ్వానించారు. ఉపవాస దీక్షల విరమణ సమయంలో ఖర్జూర పండ్లను పరస్పరం తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ, "నెలరోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేపట్టి సమాజానికి ఆధ్యాత్మిక చింతనను అందజేస్తారు. ఉపవాస దీక్షల నుండి ఎంతో ఆధ్యాత్మికతను పొంది, పేదలకు సాటివారికి సాయం చేయడమే పరమావధిగా పెట్టుకుంటారు. నెల రోజులపాటు అన్ని కార్యక్రమాలను పక్కనపెట్టి అల్లా ప్రార్థనలో లీనమయ్యే ముస్లిం ప్రజలు ఎంతో నిష్టగా ఉంటారు. తాము సంపాదించిన సంపాదనలో పేదలకు దానధర్మాల ద్వారా జగత్ ఇవ్వడం ఈ పండగ ప్రత్యేకత" అని పేర్కొన్నారు. మతాలు కులాలు వేరైనా మానవులంతా ఒకటేనని, దేవుడు ఒక్కడేనని ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ముబారక్ అలీ ఖాన్, అలీమ్, కబీర్, సీనియర్ నాయకులు చెంది తిరుపతిరెడ్డి తదితరులు హాజరయ్యారు. వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే, షాద్ నగర్

ముబారక్ అలీ ఖాన్, మైనార్టీ నాయకులు



# అనుమాన స్పదంగా మహిళ ఆత్మహత్య..!

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

భర్త చిత్ర హింసలు పెట్టి హత్య చేశాడంటూ మృతురాలి తల్లిదండ్రుల ఆరోపణ..బోనకల్లు మండలం ఆళ్లపాడు లో జరిగిన సంఘటన..మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం చేయించిన అధికారులు కట్టుకున్న భర్త కాల యముడు అయ్యాడా అంటే అవుననే చెబుతున్నారు మృతురాలి తల్లిదండ్రులు, బంధువులు. బోనకల్లు మండలం ఆళ్లపాడు గ్రామానికి చెందిన షేక్ జానీ బేగం (జరీనా) అనే వివాహిత మహిళ నిన్న మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా ఈరోజు వెలుగు చూసింది. అయితే ఆత్మహత్య చేసుకున్న తర్వాత భర్త మృతురాలి తల్లిదండ్రులకు ఆలస్యంగా సమాచారం అందించారు.ఈ లోగానే మృతదేహాన్ని హుటాహుటిన పోలీసుల సమక్షంలో మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు మృతురాలు బంధువులు పేర్కొన్నారు. మధిర ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం రూములో చనిపోయి శవాల పడి ఉన్న కూతురిని చూసి తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా వినిపిస్తూ శవాన్ని బంధువులతో పాటు చూశారు. అయితే మృతురాలి మృతదేహంపై ఇనపరాడుతో కొట్టినట్లుగా దెబ్బలు ఉన్నాయని, కమిలిపోయిన గాయాలు ఉన్నాయంటూ మృతురాలు తల్లిదండ్రులు బంధువులు ఆరోపించి అక్కడే ఉన్న బోనకల్ ఎస్సై మధుకి ఫిర్యాదు చేశారు. మృతురాలు స్వగ్రామం ఖమ్మం వద్ద అగ్రహారం. కాగా మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు అయితే గత కొంతకాలంగా భర్త మస్తాన్ నా బిడ్డను చిత్ర హింసలు పెట్టి కొడుతున్నాడని పలుమార్లు మాకు ఫిర్యాదు చేసినట్లు తల్లిదండ్రులు ఎస్ కే పాషా రజియా సుల్తానా బేగం పేర్కొన్నారు. అయితే వీరి మధ్య కుటుంబ కలహాలకు అక్రమ సంబంధమే కారణమని మా అల్లుడు మస్తాన్ వేరే అమ్మాయితో అక్రమ సంబంధం పెట్టుకొని నా బిడ్డను తన తల్లి, అతను తమ్ముడు, తమ్ముడి భార్య కలిసి కొట్టి చంపారని మృతురాలి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కాగా ఇప్పటికే భర్త మస్తాన్ ను పై కేసు నమోదు చేసి పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే నా బిడ్డను చంపిన మస్తాన్ అతని తల్లి తమ్ముడు, తమ్ముడు భార్యపై కూడా కేసు నమోదు చేయాలని మృతురాలి తల్లిదండ్రులు బంధువులు పేర్కొంటున్నారు. ఈ విషయంలో పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని మృతురాలి తల్లిదండ్రులు కోరుతున్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ,

16 మార్చి 2025.చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన దేనబోయిన రమ-రమేష్ యాదవ్ దంపతుల కూతురు ప్రవళిక-రాకేష్ యాదవ్ లా వివాహ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చెన్నారావుపేట మండల మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్దేన రమేష్, తప్పేట రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్,గ్రామ పార్టీ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీనోద్దిన్, మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా

## శేరిలింగంపల్లి కాంగ్రెస్ నేతలు నిరసన,కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం

శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 16 (ప్రజాగొంతుక) :



తెలంగాణ రాష్ట్రానికి దళిత ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం చందానగర్ అంబెడ్కర్ విగ్రహం వద్ద కేటీఆర్,జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సౌందర్య రాజన్ నేతృత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినంతరం చేపట్టిన ధర్నా కార్యక్రమంలో ఓబీసీ దేవేలెప్మెంట్ చైర్మన్ జేరిపేటి జైపాల్,శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రివర్యులు జగదీశ్ రెడ్డి గారి శాసనసభ సభ్యత్వం రద్దు చేయాలని,బిఆర్ఎస్ పార్టీ దళిత స్పీకర్‌ను ఓర్వలేకపోతోందని,కేసీఆర్ నిరంకుశత్వానికి ఇది నిదర్శనమని, తెలంగాణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పిన తగిన బుద్ధి రాలేదని, ఇలాంటివి మళ్ళీ జరిగితే ఊరుకోమని హెచ్చరించారు.గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గారిని అసెంబ్లీ నుంచి బర్తరఫ్ చేసిన విషయాన్ని ఎవరు మర్చిపోలేదని,లోక్ సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లు పాస్ చేసిన మీరా కుమార్ గారు తెలంగాణకు వచ్చి కేసీఆర్ గారి అపాయింట్మెంట్ అడిగితే ఇవ్వలేదని,నెరేళ్లకు వెళితే అరెస్ట్ చేశారని గుర్తుచేశారు.బిఆర్ఎస్ పార్టీ కనీస ప్రతిపక్ష పాత్ర పోషించడం కూడా రావడం లేదన్నారు,ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన బీసీ కులగణన సర్వేలో కేసీఆర్,కేటిఆర్,హరీష్ రావు పాల్గొనలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేధికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి గారి కుటుంబాన్ని సైతం తమ రాజకీయ లబ్ధి కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు.మీడియా ముసుగులో డబ్బులకు అమ్ముడు పోయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉద్యాకారులుగా చెప్పుకుని శవాల మీద పేలాల రాజకీయం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్డినేటర్ రఘునందన్ రెడ్డి,మిరియాల ప్రీతం,కటికె రాజు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సౌందర్య రాజన్,డిసిసి నాయకులు విజయభాస్కర్ రెడ్డి,సురేష్ గౌడ్,మన్నెపల్లి సాంబశివరావు,డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి,జహంగీర్,సుధాకర్,సంగారెడ్డి,కృష్ణ యాదవ్,ప్రేమ,ఓబీసీ నాయకులు కిషన్,జవీద్,భరత్,దుర్గేష్,సోషల్ మీడియా కన్వీనర్లు శ్రీహరి గౌడ్,కవిరాజ్,చందనగర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మధు,నర్సింగ్ రావు,సాయి కిషోర్,మైనారిటీ నాయకులు ఆయాజ్ ఖాన్,జవీద్,దస్తగిరి,ఇంతియాజ్,వెంకట్ నారాయణ, హనీఫ్,మౌలానా,సదీక్,కృష్ణ,మహిళలు తన్వీర్,ప్రియదర్శిని, పర్వీన్,జయ, దుర్గ, శాంత,అజ్మిత తదితరులు పాల్గొ



## నూతన వధూవరులను ఆశీర్వదించిన

### చెన్నారావుపేట మండల కాంగ్రెస్ నాయకులు.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుకు న్యూస్ )

16 మార్చి 2025.లిచెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన నార్లపురపు సరోజన-అయిలయ్య దంపతుల కుమారుడు భరత్ కూమార్ -సుష్మ స్వరాజ్ లా వివాహ వేడుక ఉర్సు గుట్ట పల్లం కన్వెన్షన్ హాల్ లో జరుగగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీనోద్దిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను

### ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ )

16 మార్చి 2025.లి లిచెన్నారావుపేట మండలం జోజిపేట చెందిన వాకుడోత్ వాలమ్మ-బోజ్య దంపతుల కుమారుడు శివరంజన్-కళ్యాణి లా రిసెప్షన్ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నర్సంపేట గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు .లి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు అమీనోద్దిన్,మండల నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బాల్య మిత్రుని కుటుంబానికి చేయూత

2002-2003 పదో తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు సందని నరసింహులు కుటుంబానికి 35 వేలు ఆర్థిక సహాయం.కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్పూర్ గ్రామంలో 2002-2003 పదో తరగతి చదువుకున్న చిన్ననాటి స్నేహితుడు సందని నరసింహులు అనారోగ్యంతో చనిపోయారు.ఈ విషయం తెలుసుకున్న పదో తరగతి వారితో చదువుకున్న చిన్ననాటి స్నేహితులు అందరు కలిసి ఆ మిత్రుని కుటుంబానికి 35 వేలు అంత్యక్రియలు నిమిత్తం అతని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.వారి కుటుంబ సభ్యులకు మరియు అతని పిల్లలకు చదువుల విషయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇక మునుముందు వారి కుటుంబానికి ఆర్థిక సాయం తమ వంతు చేస్తామని స్నేహితులు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆనంద్,తదితర మిత్రులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

మునుగోడునియోజకవర్గం లోమునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పలు వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధువు వరులను ఆశీర్వదించడం జరిగింది.

# సమాజ సేవా తత్పరులకు సన్మాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకిర్: నల్లగొండ జిల్లా: మార్చిటీ16



శ్రీ సోమేపల్లి సోమయ్య స్మారక సేవ అధ్యయన సంస్థ ఆధ్వర్యంలో సమాజంలో ఆరోగ్యము ,విద్య ,పర్యావరణం పరిరక్షణ, ఆహార దానం, బాలల సంరక్షణ, సేంద్రీయ వ్యవసాయం, రక్తదానం సంక్షేమ లాంటి సామాజిక సేవ తత్పరులకు ఆదివారం రోజున సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన దక్షిణ మధ్య క్షేత్ర సేవ ప్రముఖ్ఆదరణీయ శ్రీ ఎక్క చంద్రశేఖర్ మాట్లాడుతూ స్వర్గీయ శ్రీ సోమేపల్లి సోమయ్య తన జీవితం మొత్తాన్ని సమాజ సేవ కొరకు అంకితం చేసినటువంటి వ్యక్తి అని వారి జీవితంలో సమయపాలన పాటించేవారని జీవితంలో ప్రతి మనిషి క్రమశిక్షణ సమయపాలన ఆచరిస్తూ వారి జీవితమే పాఠంగా ప్రతి ఒక్కరికి మార్గదర్శనం చేసిన వ్యక్తి అని కొనియాడారు. నల్గొండ ఉమ్మడి జిల్లాలలో సేవా తత్పరులను సన్మానం చేశారు అదేవిధంగా ఈ పల్ రెడ్డి రామ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో సేవ చేస్తున్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా నల్గొండ ఉమ్మడి జిల్లాలో మొత్తం 25 వివిధ స్వచ్ఛంద సంస్థలకు సన్మానం చేశారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నాగ శేఖర్ , క్షేత్ర ప్రచార ప్రముఖ గొట్టముక్కల భాస్కర్ సంస్థ కోశాధికారి హనుమంతరావు విభాగ సంఘచాలకు గార్లపాటి వెంకటయ్య ,ఇటికాల కృష్ణయ్య నన్నూరి రామ్ రెడ్డి, పాల్గొన్నారు.



## బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 16 (ప్రజాగొంతుక) :

హాఫిజ్ పెట్ డివిజన్ పరిధిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలు దగ్ధం చేసి, నిరసన తెలిపిన హాఫిజ్ పెట్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు.అసెంబ్లీలో స్పీకర్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం అని,దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలను దళితల పట్ల చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డ హాఫిజ్ పెట్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ . ఈ కార్యక్రమంలో రాజు,దాసన్న, వెంకటేష్ గౌడ్,పవన్ గౌడ్, సుదీష్, గ్యానేశ్వర్,సాయి, నాయుడు, సాదిక్, అసద్, రామ్, జహీర్, శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, జానీ, సాయిరామ్ ఏ స్ వి నాయక్, పరమేశ్ నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు..

# టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్

## గౌడ్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 16 (ప్రజాగొంతుక) : టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ,దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా, అమర్యాదగా, అవమాన పరిచే విధంగా, అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డిని ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు కావున ఈ రోజు మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ చౌరస్తా లో మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ గారు మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల దళిత ప్రజా ప్రతినిధుల పట్ల అనుచితంగా,అమర్యాదగా,అవమాన పరిచే విధంగా ప్రవర్తిస్తున్నారని, మొన్న అసెంబ్లీలో స్పీకర్ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి గారు ఏక వచనంతో మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారు కావున ఈ రోజు ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి గారి దిష్టిబొమ్మను మియాపూర్ డివిజన్ నాయకులతో కలసి దగ్ధం చేయడం జరిగినది అని, రానున్న రోజులలో బిఆర్ఏస్ పార్టీ నాయకులకు దలితులపైన వున్న ప్రేమ తెలియజేస్తున్నది అని తెలియజేశారు ఇలాంటి వాక్యాలు చేసిన నాయకులు ఎవరైనా వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్,శేరిలింగంపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జాకీర్ హుస్సేన్, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, మహిళా నాయకురాలు, రాణి,ఉమ, కృష్ణ, మియాపూర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్ నాయక్, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు రాజు గౌడ్,శివ విజయ్, గోల్కొండ రాజు,పాండు, వంశి, అవినాష్, తౌసిప్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ గ్రామ మహాసభ

ప్రజా గొంతుక న్యూస్/లింగాలఘణపురం



మండలంలోని కళ్లెం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ తిప్పారపు దేవయ్య అధ్యక్షతన కళ్లెం సిపిఐ పార్టీ గ్రామ మహాసభ జరిగింది.ఈ సమావేశానికి లింగాల గణపురం సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రావుల సదానంద్ హాజరై మాట్లాడుతూ..100 ఏండ్ల ఎర్ర జెండా కార్మిక జీవితాలకు అండ అన్నారు .ఆనాడు భారతదేశానికి స్వాతంత్రం రావడానికి కూడా వందలాది మంది భారత కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు అమరులయ్యారన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత బ్రిటిష్ వాళ్ళు వదిలి వెళ్ళిన తర్వాత మన తెలంగాణకు స్వాతంత్రం రాలేదు అంటూ రజాకార్ల దేశముకుల దొరల పరిపాలన ఉండేది.ఈ తెలంగాణ స్వాతంత్రం రావడానికి తెలంగాణ రైతాంగ



సాయుధ పోరాట వీరుల ఫలితంగానే ఆ పోరాటంలో చాకలి ఐలమ్మ దొడ్డి కొమురయ్య ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆరుట్ల కమలమ్మ నల్లా నర్సింలు అలాంటి పోరాట నాయకుల వలన తెలంగాణకు రజాకాల్లో దేశ్ముకులు దొరల చర నుంచి విముక్తి తెచార్టీ పోరాట ఫలితంగానే ఉపాధి హామీ చట్టం కూడా వచ్చిందన్నారు.వందేళ్ళ భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు ఎన్నో సమరాలు ఎన్నో త్యాగాలు ఎన్నో అరాటాలు ఇప్పటికీ ఎప్పటికీ ప్రజల అండగా ఉంటుంది ఉంటదన్నారు.ప్రజల పక్షాన పోరాటం చేస్తూనే ఉంటుంది.కాబట్టి పార్టీలో చేరండని పిలుపు ఇచ్చారు.అలాగే శాఖ జనరల్ సెక్రటరీగా మబ్బు రవి జాయింట్ సెక్రటరీగా కొత్తపేట కనకరాజు ఎన్నుకోవడం జరిగింది.ఈ సమావేశానికి సీనియర్ నాయకులు సింగర బోయిన రాజు,నకిర్త రాములు,ఎం అబ్బయ్య ,డి నర్సిరెడ్డి,టి పరుశరాములు ,ఎన్ నరేష్ దండు యాదగిరి,కె నరసింహులు,టి శ్రీను, యాదగిరి,ఎం పరుశరాములు,టీ వెంకన్న తదితరులు పాల్గొన్నారు



## ఓదెలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :ఓదెల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పా ఠశాలలో 1989-1990 విద్యా సంవత్సరంలో చదువు కున్న పదవ తరగతి పూర్వ విద్యార్థులు పాఠశాల ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనా నికి అప్పటి పాఠశాల ఉపాధ్యాయులు గోలి, మల్లయ్య, ఎడ్ల లక్ష్మారెడ్డి, బొంగోని లింగయ్య ఉపా ధ్యాయ బృందం పాల్గొన్నారు. విద్యార్థులందరూ ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఒకరినొకరు స్మరించుకుంటూ తీపి జ్ఞాపకంలో తేలుతూ స్నేహితులందరూ ఆనందంగా గడిపారు, ఇలా అందరం ఒక్క చోటికి చేరడం ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వారి గురువులను పూలమాలలు, మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, సందడి చేశారు. ఈ కార్యక్రమంలో 50 మంది పూర్వ వి ద్యార్థులు, కుటుంబ సభ్యులు,ఉపాధ్యాయబృందం పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే విజయరమణ రావు





ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :పెద్దపల్లి మండలంలోని రంగాపూర్ గ్రామంలో ఎం. జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్, డి.ఎం.ఎఫ్.టీ మరియు స.ఆర్.ఆర్ గ్రాంట్ ద్వారా ?35,00,000/- లక్షల రూపాయల నిధులతో సి.సి రోడ్లకు స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో గంట రమేష్, ఎనగందుల ప్రదీప్, అరె సంతోష్, ఆడెపు వెంకటేష్, కలవేన నరేందర్, బొడ్డుపల్లి అశోక్, సతీష్, సారయ్య గౌడ్, సతీష్ గౌడ్, శంకర్, కార్తీక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మాల జంగం ఉమామహేశ్వర సంగం

### జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆరే దేవలింగం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 16:మెదక్ జిల్లా. మాల జంగం ఉమామహేశ్వర సంగం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా ఆరే దేవలింగం గ్రామం కొంతాన్ పల్లి మండలం శివంపేట, ప్రధాన కార్యదర్శి సిదిరే వీరేష్, ఉపాధ్యక్షులు ఆరే స్వామి, కోశాధికారి ఆరే భూమలింగం( మురళి) గ్రామం కొంతాన్ పల్లి మండలం శివంపేట, తమ్ముడి దయానంద్, సహాయక కార్యదర్శి కురుకుంట్ల ప్రవీణ్, ప్రచార కార్యదర్శి మేకల గురుమూర్తి, కురుకుంట్ల హరిశంకర్ మరియు సంఘం సభ్యులు ఆరే స్వామి, కాలే నిరంజన్, వీరస్వామి, నాగరాజు, సత్యలింగం, సాయి, బాబు ,భాను ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.



## శిల్పారామంలో అలరించిన భరతనాట్య,కూచిపూడి నృత్య ప్రదర్శనలు

శేరిలింగంపల్లి ప్రతినిది మార్చి 16 (ప్రజాగొంతుక) : మాదాపూర్ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం భరతనాట్యం, కూచిపూడి మరియు సంగీత కచేరి ఎంతగానో అలరించాయి. చెన్నై నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి కుమారి వర్ష రాజ్ కుమార్ తన ప్రదర్శనలో అర్ధనారీశ్వరం స్తోత్రం, కంజదళయాదాక్షి, అన్నయ్య కీర్తన, మీరా భజన, తిల్లాన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. స్నేహ రాంచందర్ శిష్య బృందం సంగీత కచేరి లో ఏకదంతం వినాయక, నమో శారదా, రామ రామ, శంకర పూజితేయ్, ఎందుకయ్యా సాంబశివ, అంబుజవాసిని , జయ జయ పర్య భారతి పాటలను దివ్య, అనన్య, లహరి, హితేష్ మొదలైనవారు ఆలపించారు. కూచిపూడి నృత్య ప్రదర్శనలో గజాననయుతం, తుంబుర మీటేదెవ, జతిస్వరం, రామదాసు కీర్తన, జనుత శబ్దం, ఆధ్యాత్మరామాయణ కీర్తన అంశాలను తాన్యా శ్యామా, ఆధ్య, నేహా, నైతిక, సాయి శ్రీక్షిత, అవంతిక , కీర్తిక, అద్వికా కృషిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు పద్మ కళ్యాణ్ ,నిరంజన్ కళాకారులను అభినందించారు.



## ఘనంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడి జన్మదిన వేడుకలు...

కాంగ్రెస్ పార్టీ నాయకుడు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ చైర్మన్....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా ,బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు జ్యోతి భాస్కర్ జన్మదిన వేడుకలలో జనగామ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని శాలువాలతోసన్మానించి ,కేకులు కట్ చేపించి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు, జనగామ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రకాశ్ ,అరవింద్ కాంగ్రెస్ నాయకులు గుర్రపు బాలరాజు,దత్రపు నరేష్ కుమార్,వేముల వెంకట్ గౌడ్,గంగరబోయిన శ్రీను,దిడిగ రమేష్,చిలుముల విజయభాస్కర్,కొక్కలకొండ బాబు,గంగరబోయిన మహేందర్,దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి వివాహానికి పుస్తె మట్టెలు అందించిన వాస్విక్ ఫౌండేషన్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఇందిరానగర్ లో కొన్నె ఎల్లమ్మ కిష్టయ్యల కూతురు వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు పుస్తె మట్టెలు అందజేశారు. వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి ఆదేశాలతో మేస్త్రి పని చేస్తూ ఆర్థికంగా వెనుకబడిన కొన్నే కిష్టయ్య ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తమ వంతు సహాయంగా పుస్తె మట్టలు ఫౌండేషన్ సభ్యుడు ఆముదాల భూపాల్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, గంధమల్ల నరేందర్, వినోద్ రవీందర్ రెడ్డి, పిల్లి ఆంజనేయులు, జంపయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. కిష్టయ్య కుటుంబ సభ్యులు తమ కూతురు వివాహానికి సహకారం అందించిన వాస్విక్ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.



## మృతుల కుటుంబానికి అండగా జంగిటి విద్యానాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలో కొద్దిరోజుల క్రితం నీటి సంపులో పడి మరణించిన నిరుపేద కుటుంబానికి చెందిన బాల చారి కుటుంబానికి 5,000 రూపాయలు , కొద్దిరోజుల క్రితం మరణించిన కర్రె వజ్రమ్మ కుటుంబానికి 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు .ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట టౌన్ అధ్యక్షులు కోడూరి మహాత్మాచారి, ప్రధాన కార్యదర్శి కర్రె నరేష్, నాయకులు జంపయ్యా,దాచేపల్లి రాజయ్య, గుర్రం బాలరాజు, గంధ మల్ల కిష్టయ్య,భాస్కర్,రవి,చింతల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.





# పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన జంగిటి విధ్యానాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలోని ఇంద్ర నగర్ కాలనికి చెందిన గుడిసె ఎల్లవ్వ కిష్టయ్య చిన్న కుమార్తె మానస వివాహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విధ్యానాథ్ 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకున్నారు అనంతరం ఆనంతం అమ్మాయి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తోచిన సహాయాన్ని వారికి అందించి అండగా నిలిచిన విధ్యానాథ్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు విధ్యనాథ్ మాట్లాడుతూ నిజమైన పేదవారికి తోచిన సహాయాన్ని అందిస్తే మనసు సంతృప్తి చెందుతుందని ఇలాంటి సేవా కార్యక్రమాలు మున్ముందు మరెన్నో చేపడుతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పడమటి కేశ్వాపూరు మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్,సీనియర్ నాయకులు గంధమల్ల జంపయ్య,గుర్రం బాల్ రాజు,గంధమల్ల కిష్టయ్య,భాస్కర్,యువ నాయకులు అఖిల్ మాల,అభి, తదితరులు పాల్గొన్నారు...



# ఆడబిడ్డ పెళ్ళి కి అండగా నిలిచిన వెంకన్న.....

ప్రజా గొంతుక/బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలో ని ఇందిరానగర్ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన కొన్నె ఎల్లవ్వ కిష్టయ్య చిన్న కుమారై అయిన మానస వివాహానికి చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకన్న 5000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు, ఈ సహాయాన్ని అమ్మాయి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు వారి నివాసానికి వెళ్లి అందజేశారు అనంతరం అమ్మాయి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తోచిన సహాయాన్ని అందించిన నల్లనాగుల శ్వేత వెంకన్న కి వారి కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధ మల్ల జంపయ్య, గంధ మల్ల కిష్టయ్య, యువ నాయకులు అఖిల్ మాల, సమ్మేశ్వర్ అభివర్మ, తదితరులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డ వివాహానికి కానుక అందించిన జిల్లా సందీప్...

ప్రజా గొంతుక/ బచ్చన్నపేట :జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాలిరెడ్డి సూచనల మేరకు బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఇంద్ర నగర్ కాలనీ నిరుపేద కుటుంబానికి చెందిన గుడిసె ఎల్లవ్వ కిష్టయ్య కుమారై మానస వివాహానికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జిల్లా సందీప్ 5,000 సహాయాన్ని అందజేశారు అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం అని తెలిపిన వెంటనే స్పందించి ఆ పేదింటి బిడ్డ పెళ్లికి కనుక అందించడం చాలా సంతోషమని, ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజలకు మరిన్ని సేవలందిస్తూ ప్రజల మన్ననలను పొందాలని, కాలనీవాసుల అందరి తరపున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంధ మల్ల జంపయ్య, దాచేపల్లి రాజయ్య, గంధ మల్ల కృష్ణయ్య, చెరుకూరి శ్రీనివాస్, కొండ హరికృష్ణ, కర్రి రవి జంగిటి నరేష్, యువ నాయకులు అఖిల్ మాల, అభి వర్మ, తదితరులు పాల్గొన్నారు.




# మృతుడి కుటుంబానికి బియ్యం సాయంగా అందించిన లయన్ ఈదులకంటి ప్రతాప్ రెడ్డి..